

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 19, డిసెంబర్ 2023 | 8 పేజీలు

వివేకా హత్య కేసులో మరో కీలక పరిణామం

రామ్‌సింగ్, సునీత, రాజశేఖర్‌రెడ్డిలపై కేసు నమోదుకు ఆదేశాలు: న్యాయవాది ఓబులరెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-పులివెందుల: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుందని న్యాయవాది ఓబుళరెడ్డి వెల్లడించారు. పులివెందుల పట్టణంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019 మార్చి 15వ తేదీన మాజీ మంత్రి వివేకా హత్య జరిగిందన్నారు. ఈ హత్య కేసుకు సంబంధించి కొంత కాలం తర్వాత సీబీఐకి అప్పగించారన్నారు. ఈ కేసులో సాక్షులలో ఒకరైన వివేకా పిఏ కృష్ణారెడ్డిని సీబీఐ విచారణ చేపట్టిందన్నారు. అయితే అప్పట్లో వివేకా కుమార్తె సునీత, అల్లుడు రాజశేఖర్‌రెడ్డిలు చెప్పివారిపై కేసు నమోదు చేయాలని అప్పటి అడిషనల్ ఎస్పీ రామ్‌సింగ్‌పై ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ క్రమంలో వివేకా హత్య కేసులో తాము చెప్పిన పేర్లు వెల్లడించాలని

-2లో

అక్రమార్జనే ధ్యేయంగా..

గ్రావెల్ అక్రమ తరలింపు

- చోద్యం చూస్తున్న అధికారులు
-కొండలు గుట్టలను వదలని అక్రమార్కులు

విశాలాంధ్ర-వేంపల్లె: వైఎస్సార్ జిల్లాలో అక్రమార్జనే ధ్యేయంగా గ్రావెల్ ను అక్రమ రవాణా చేస్తున్నారు. ఇదంతా చూస్తుండి కూడా అధికారులు చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చివరకు కొండలు, గుట్టలను ఏ ఒక్కటి వదలకుండా కొంత మంది అక్రమార్కులు బరితెగించి గ్రావెల్‌ను అక్రమంగా తరలిస్తున్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే ఇలాంటి అక్రమాలు చోటు చేసుకుంటే మిగిలిన ప్రాంతాల పరిస్థితి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. వైఎస్ఆర్ జిల్లా పెండ్లిమర్రి మండల పరిధిలో అక్రమ సంపాదనే ద్యేయంగా కొందరు నాయకుల జేబులు నింపుకుంటున్నారు. పగడాలపల్లె వద్ద గుట్టను అక్రమంగా తవ్వుతూ గ్రావెల్ ను సొమ్ము చేసుకుంటూ కొండలు, గుట్టలు చదును చేస్తున్నారు.మైనింగ్ శాఖాధికారులు ఉన్నారా లేరా అనే ఉనికి కూడా కానరాలేదు.. ప్రతిపక్ష నాయకులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. పేదప్రజలు తమ అవసరాలకు తరలించుకుంటే క్షణాల్లో వాలిపోయే మైనింగ్‌అధికారులు అక్రమార్కులు తరలించే సమయంలో అటువైపు తొంగి చూడకపోవడం వెనుక ఏ ఆంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మామూళ్ళ మత్తులో తూగుతున్నారా...? లేక అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కళ్లు తెరచి గ్రావెల్ అక్రమ రవాణాను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

డిప్యూటీసీఎం అంజాద్ బాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జగనన్న ప్రభుత్వంలోనే మహిళలకు పెద్ద పీఠ వేసి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోం దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్‌బి అంజాద్‌భాష అన్నారు. సోమవారం స్థానిక అగాడి వీధి 26 వ డివిజన్ పరిధిలో మాసాపేట సచివాలయం-1 లో కార్పొరేటర్ నాగమణి ఇంచార్జి త్యాగరాజు ఆధ్వర్యంలో "ఆంధ్రప్రదేశ్ కి జగనన్నే ఎందుకు కావాలంటే" అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి అంజాద్ భాష మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం లోనే మహిళల కు పెద్ద పీఠ వేసి సంక్షేమ పథకాలను అందిం చడం జరుగుతోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇంకా అభివృద్ధి చెందాలంటే, మనందరి కుటుంబాలు బాగుపడాలంటే మళ్ళీ జగన్ ప్రభుత్వం రావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అందించడం జరిగిందని ఇలా గత ఏ ప్రభుత్వాలలో ఏ ముఖ్యమంత్రి లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేశారన్నారు. మాటతప్పం మడమ తిప్పం, నేను విన్నాను నేను ఉన్నాను, అభివృద్ధి ఎంత ముఖ్యమో సంక్షేమం అంతే ముఖ్యమని సిద్ధాంతాలతో పరిపాలన చేశారని అన్నారు. పేద ప్రజల కొరకు రైతు భరోసా, రైతు భరోసా కేంద్రాలు, ఉచిత పంటల బీమా, ఆరోగ్యశ్రీ, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం, నాడు నేడు ఆరోగ్యం, ఫీజు రియంబర్స్మెంట్, అమ్మ ఒడి, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, పెన్షన్ కానుక, ఇండ్ల నిర్మాణం, సచివాలయం వాలంటీర్లు, జల యజ్ఞం, జగనన్న భూహక్కు భూ రక్ష తదితర ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందించడం జరిగిందని ప్రజలందరూ జగనన్న వైపే ఉండాలని ఆశీర్వదించాలని అన్నారు. జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిగా ఉంటే మరిన్ని ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అందించడం జరుగుతుందని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే భారత దేశ చరిత్రలో ఎన్నడూ ఎరుగని జనరంజక పాలన జరుగుతోందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రస్తుతం వరకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. జగనన్న ఉంటేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భవిష్యత్తు అని అన్నారు. పేదలు గెలిచే వరకు వారి జీవితాలు బాగుపడే వరకు ఈ యుద్ధం సాగు తూనే ఉంటుందని అన్నారు. మహిళా సాధికారత మరియు మహిళా సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను, విద్య ఆరోగ్యం మరియు సామాజిక రంగ పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ యొక్క పురోగతిని ప్రపంచ బ్యాంక్ ప్రసంశించిందని చెప్పారు. గత ప్రభుత్వంలో ప్రజలను విస్మరించి వారి ఇష్టారాజ్యంగా పాలన చేయడం జరిగిందని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాల క్యాలండర్ ను రూపొందించి ప్రజల చెంతకు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని అన్నారు. కరోనా సమయంలో గత ప్రభుత్వ నాయకులు ఎవరు కూడా ప్రజల అందుబాటులో లేరని జగనన్న ప్రభుత్వంలో ప్రతి నాయకుడు ప్రజల చెంతనే ఉండి సహాయ సలహాకారాలు అందించడం జరిగిందని అన్నారు. ఇలాంటి మంచి వ్యక్తిని ఆదరించాలని ఆశీర్వదించాలని మరి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అన్నారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగనన్న అన్న సంక్షేమ పథకాల ఫ్లెక్సీని, "ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు రావాలి" ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్, 26 వ డివిజన్ కార్పొరేటర్ నాగమణి, ఇంచార్జి త్యాగరాజు, కార్పొరేటర్స్ షేక్ మహమ్మద్ షఫీ,మల్లికార్జున, చెన్నయ్య, నాయకులు నరపు రెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, జహీర్, చైతన్య, సంపత్, ఆదినారాయణ, నాగేంద్ర బాబు,రామ్మోహన్ రెడ్డి, వినోద్, గౌస్ పీర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యవరం మాజీ డైరెక్టర్ వెస్లీ మృతి

పలువురు ప్రముఖులు సంతాపం- ముగిసిన అంత్యక్రియలు

విశాలాంధ్ర-మదనపల్లె : ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ మాజీ డైరెక్టర్ డాక్టర్ వెస్లీ ఆదివారం రాత్రి క్రిస్మస్ వేడుకలలో పాల్గొని ప్రసంగించిన అనంతరం కుర్చీలో కూర్చొని కుప్పకూలడంతో హుటాహుటిని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించడంతో అప్పటికే ఆయన గుండెపోటుతో మృతి చెందినట్లు డాక్టర్ ధృవీకరించారని కుటుంబీకులు తెలిపారు. సోమవారం ఆయన భౌతికకాయానికి పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేశారు. ఇందులో మాజీ ఎంఎల్‌సి బి.నరేష్‌కుమార్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.రవికుమార్, అనంతపురం జిల్లా వైద్యాధికారి పాల్ రవికుమార్, రాయలసీయ డయాసిస్ బిసప్ వరప్రసాద్, ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర, మాజీ ఎంపిపి జికె వెంకటరమణ, సర్పంచ్ ఈశ్వరయ్య, పట్టణంలోపి పలువురు వైద్యులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళ్ళులు అర్పించి వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు. అనంత రం కన్నీటి వీడ్కొలుతో ఆరోగ్యవరం స్మశానవాటి కలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన వేలాది మంది పేదప్రజలను క్షయవ్యాధి నుండి కాపాడి ప్రాణ భిక్ష పెట్టారు.ఆయన కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం సింహాద్రి పురంకు చెందిన దొరస్వామి,కనకమ్మ దంపతుల 11వ సంతా నం ఈయన 10వ తరగతి వరకు సింహాద్రిపురంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో,ఇంటర్ పులివెందులలో, బిఎస్సీ కడప డిగ్రీ కళాశాలో అభ్యశించారు. అనంతరం తమిళనాడు రాష్ట్రంలోని వేలూరు సియంసి మెడికల్ కళాశాలలో వైద్య విద్యను అభ్యశించారు. మొదట మదనపల్లె ఎంఎల్ఎల్ అసుపత్రి, జమ్మల మడుగులోని క్యాంబెల్ ఆసుపత్రిలలో డైరెక్టర్‌గా పని చేసి ప్రజలకు సేవలు అందించారు. 1990లో మదనపల్లె ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ నందు డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి ఎంతో మంది దక్షణ భారతదేశంలో వివిధ రాష్ట్ర నుండి వచ్చి క్షయ వ్యాధిగ్రస్థులను వైద్యాన్ని ప్రాణబిక్ష పెట్టారు. అంతే కాకుండా ఆరోగ్యవరం నందు మెడికల్ కళాశాలనుస్థాపించేందు కోసం స్వర్గియ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో ఎంతోగానో పోరాటం చేశారు. కానీ కొన్ని రాజకీయ కారణాల ధృష్ట్యా మెడికల్ కళాశాలను తీసుకురావడానికి సపలీకృతం కాలేక పోయారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. 2023లో రాయలసీమ డైయాసీస్‌లో నెలకొన్న రాజకీయ కారణాలతో డైరెక్టర్ పదవి నుండి బలవంతంగా బిషప్ వరప్రసాద్ తొలగించారు. అనంతరం పేదలకు తిరిగి వైదర్యం అందించాడానికి సిటియం క్రాస్ నందు వైద్య సేవలు పున:రుద్దరించారు. ఈయన మృతితో ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ మరియు గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆయన 33 సంవత్సరాలుగా ప్రజలకు అందించిన వైద్యసేవలు గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్యంతమైయ్యారు.

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

విశాలాంధ్ర- వేంపల్లె: అంగన్వాడీలకు సంబంధించిన న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరిం చాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి, సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్వాడీలు చేపడుతున్న సమ్మెకు టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల ముందు అంగన్వాడీలకు కనీస వేతనం కింద రూ.26 వేలు పెంచడం జరుగుతుందన్నారు. అయితే ఇంతవరకు కనీసం వేతనం పెంచకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుతం పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు, పెంచిన విద్యుత్ చార్జీలు, అలాగే గ్యాస్ ధరల నైపథ్యంలో అంగన్వాడీల డిమాండ్లు సహేతుకమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి, అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించకపోతే, వారి డిమాండ్లు నేరవేరంత వరకు టిడిపి మద్దతుగా నిలుస్తోంద న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షుడు ఆర్వీ రమేష్, నాగ భూషణం, అల్లాబకష్, తిప్పారెడ్డి, షరీఫ్, ఇలియాస్, రమణ, సుబ్బరాయుడు, లాడెన్, శివయ్య, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

మక్కా యాత్ర దిగ్విజయం

విశాలాంధ్ర- పులివెందుల: పులి వెందులకు చెందిన వైసీపీ సీనియర్ నేత, మాజీ కౌన్సిలర్ నూరుల్లా కుటుంబ సభ్యులు చేపట్టిన మక్కా యాత్ర దిగ్వి జయంగా ముగిసింది. గత నెల నవంబరు 16వ తేదీన సుమారు 15 మందితో కలిసి ఉమ్రాహ్ ఉద్దేశంతో బయలుదేరారు. ముస్లింలకు పవిత్రమైన పుణ్యక్షేత్రం సౌదీ అరేబియాలోని మక్కాను దర్శించుకుని అల్లాహ్ దీవెనలు పొంది ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్షేమంగా ఇంటికి చేరుకున్న బృం దానికి రాష్ట్ర ముస్లిం స్వర్ణకార కార్యదర్శి అలిసత్తార్ ప్రొద్దుటూరు స్వర్ణకారులు నూరుద్దీన్ , అఫ్జల్, రఫీ, అలి నూరుల్లాహను అభినందించారు.

.. మరో కీలక పరిణామం

(మొదటి పేజీ తరువాయి) కృష్ణారెడ్డిపై సీబీఐ అధికారులు ఒత్తిడి తీసుకొచ్చారన్నారు. అయితే తనకు తెలిసిన వారి పేర్లు మాత్రమే చెబుతానని తెలియని వారిపేర్లు ఎలా చెబుతానంటూ కృష్ణారెడ్డి సీబీఐ అధికారులకు విన్నవిం చారన్నారు. దీంతో అప్పట్లో కడప, ఢిల్లీ ప్రాంతాలలో కృష్ణారెడ్డికి కోటింగ్ ఇచ్చారన్నారు. థర్డ్‌డిగ్రీ ప్రయోగించారని కృష్ణారెడ్డి వెల్లడించారన్నారు. తనకు సీబీఐ అధికారుల నుంచి ప్రాణహాని ఉందని, రక్షణ కావాలని కోరుతూ 2021 నవంబరులో కడప ఎస్పికి కృష్ణారెడ్డి ఫిర్యాదు చేశారన్నారు. కృష్ణారెడ్డి ఫిర్యాదు గురించి ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో కృష్ణారెడ్డి సుప్రీమ్‌కోర్టులో ప్రైవేటు కంప్లెయింట్ చేశారన్నారు. కృష్ణారెడ్డి ఫిర్యాదు నేపథ్యంలో సీబీఐ అధికారి రామ్‌సింగ్, సునీత, రాజశేఖరరెడ్డిలపై కేసు నమోదు చేసి ఆ తర్వాత జనవరి 4వ తేదీన చార్జీషీటును సమర్పించాలని అర్బన్ పోలీసులకు ఆదేశాలు వచ్చాయని ఓబులరెడ్డి వెల్లడించారు. ఏ-1గా రామ్‌సింగ్, ఏ-2గా రాజశేఖర్ రెడ్డి, ఏ-3గా సునీతలపై కేసు నమోదు చేశారని తెలిపారు.

ఉద్యోగ నియామకాలు పూర్తి అర్హతల ప్రాతిపదికన జరుగుతాయి

వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సురేఖ వెల్లడి

విశాలాంధ్ర -కడప : ప్రిన్సిపాల్ ప్రభుత్వ వైద్య కళాశాల కడప వారి ఆధ్వర్యంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ ,క్యాన్సర్ కేర్ సెంటర్ కడప మరియు డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల, ప్రభుత్వ వైద్య కళాశాల పులివెందులలో కాంట్రాక్టు పద్ధతిన ఉద్యోగ నియామకాల కొరకు దరఖాస్తులు 16.12.2023 నుండి 21.12.2023 వరకు స్వీకరించడం జరుగుచున్నది. ఈ ఉద్యోగ నియామకాలలో ఎటువంటి సిఫారసులు గాని పైరవీలు గాని జరగవు. మరియు పూర్తి అర్హతల ప్రాతిపదికన జరుగుతాయి. ఎలాంటి అపోహలు, పుకార్లు మరియు దళారీల మాటలను నమ్మవద్దని దరఖాస్తుదారులకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సురేఖ తెలిపారు.

పురుగు మందులపై రైతులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని ఎర్రగుడి పాడు గ్రామంలో సోమవారం పురుగు మందులపై రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం నాగార్జున అగ్రికెమ్ కంపెనీ మేనేజర్ సురేష్ ఆధ్వర్యంలో వివిధ పంటలలో వస్తున్న తెగుళ్ళపై ప్రముఖ కంపెనీ నాగార్జున అగ్రికెమ్ కంపెనీ తయారుచేసిన పురుగుమందుల వాడకం గురించి స్థానిక రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా : పుత్తా

విశాలాంధ్ర - చెన్నూరు : మూడు నెలల్లో వైసీపీ పాలన పోయి తెలుగుదేశం పాలన వస్తుందని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని కమలాపురం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నర్సింహారెడ్డి పేర్కొన్నారు. సోమవారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెం టీ కార్యక్రమంలో భాగంగా చెన్నూరు లోని రాజుల కాలనీ లక్ష్మీ నగర్ కాలనీలలో కార్యక్రమాన్ని చేపట్టారు. వైసీపీ పాలనలో విసుకుచెంది టిడిపి పాలన వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని, భూపతిరాజు ఆంజనేయుల రాజు అనంతరాజు ఆర్.పప్పు రాజు, అనంతరాజు, వీ రామరాజు, బి.సుబ్బ రాజుల ఆధ్వర్యంలో 15 రాజుల కుటుంబాలు, యానాది కాలనీలో యానాది కుటుంబాలు, దూదేకులకు సంబం ధించిన పలు కుటుంబాలు మొత్తం 60 కుటుం బాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. పుత్తా నరసింహారెడ్డికి హారతులతో స్వాగతం పలికారు. అనం తరం పుత్తా మాట్లా డుతూ ప్రతి కార్య కర్తకు అండగా ఉండి వారి అవస రాలు తీర్చేం దుకు కృషి చేస్తా నని, ఏ అవసరం వచ్చినా అందరికీ అందుబాటులో ఉంటానని పేర్కొ న్నా రు. బాబు షిరిడి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మంలో ప్రతి గ్రామంలో తిరుగుతు న్నానని, ఏ గ్రామంలో చూసిన మంచి ప్రజా దరణ లభిస్తుందని వచ్చే స్థానిక సంస్థల ఎలక్షన్లలో తెలుగుదేశంపార్టీ అధికారం చేపట్టడం తథ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు కల్లూరి విజయ భాస్కర్ రెడ్డి, ఉపాధ్య క్షుడు కుంచం రామ కృష్ణారెడ్డి, గుమ్మళ్ల మల్లికా ర్జునరెడ్డి, జడ లక్ష్మీ నారాయణ, ఐ.శివారెడ్డి, తాడిగొట్ల వెంకట సుబ్బారెడ్డి (బుజ్జన్న), షబ్బీర్ హుస్సేన్, టీడీపీ సీనియర్ నాయకులు పీవీఆర్ ఆర్, మున్నూరు అక్బర్, పాలగిరి సుదర్శన్ రెడ్డి, ఆవుల పవన్ కుమార్ రెడ్డి, మన్య మోహన్ రెడ్డి, కొండపేట సుధాకర్ రెడ్డి, ఆటోబాబు, మల్లె వెంకటసుబ్బ య్య, సంజీవరాయుడు కుటుంబ సభ్యులు, ఆకుల చలపతి, వేల్పుల సుబ్రమణ్యం, టిడిపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో గడపగడపకు ఎమ్మెల్యే

'సుధీర్' ఆత్మీయ పలకరింపు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పుర పాలిక పరిధి 14వ వార్డులో సోమవారం గడపగడపకు ఎమ్మెల్యే కార్యక్రమం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి ఆ వార్డులో పర్యటించారు. బాణాసంచా పేలుళ్ల తో ఘనస్వాగతం పలికిన శ్రేణులు నేతలను దుశ్శాలువలు, పూలమాలలతో ఘనం గా సత్క రించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే పేరుపేరున పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందు తున్న తీరు తెన్నులను నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారి నుండి పలు ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. వాటిని పరిష్కరించేం దుకు వీలుగా ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి నమోదు చేసుకోవడం కనిపించింది. ఆద్యంతం కార్యక్రమం ఉల్లాస భరిత వాతావర ణంలో కొనసాగింది. ఎమ్మెల్యే ఆత్మీయ పలకరింపులతో వార్డు ప్రజలు తడిసి ముద్దయ్యా రు. పలువురు శీతల పానీయాలు, తేనేటి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ జంషిద్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి, వార్డు పర్యవేక్షకులు ఆర్.ఎస్. షాహిద్, యర్రగుంట్ల జెడ్పిటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, విద్యార్థి విభాగం నాయకులు బోరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, అబ్దుల్‌ఖాదర్, షామీర్‌బాషా, నియోజకవర్గ సోషల్ మీడియా ప్రతినిధులు భూమిరెడ్డి దివాకర్‌రెడ్డి, షర్ఫుద్దీన్ తో పాటు పార్టీ సీనియర్ నాయకులు దాసరి నారాయణరెడ్డి, దాసరి వెంకటశివారెడ్డి, యూస ఫ్, హరిప్రసాద్‌రెడ్డి, రామలింగారెడ్డి, జీరెడ్డి మల్లికార్జునరెడ్డి, సాయిప్రసాద్‌రెడ్డి, ఆర్.ప్రతాప్‌రెడ్డి, కెవి సుబ్బారెడ్డి, నిడిజువ్వి రాజారెడ్డి, పురపాలికకు చెందిన కౌన్సిలర్లు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, పాల్గొన్నారు.

చంద్రబాబు ఆదేశిస్తే రాజంపేట అసెంబ్లీకి పోటీ చేస్తా: నెల్లటూరి



విశాలాంధ్ర- ఒంటిమిట్ట : తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకు డు, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు టీడీపీ తరపున రాజం పేట అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేయ మని ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నా నని డెంటల్ డాక్టర్ నెల్లటూరి మధు సూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి 10 గంటలకు రాష్ట్ర టీడీపీ కార్యాలయం నుంచి అధిష్టానం పిలుపు మేరకు మధుసూదన్‌రెడ్డి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డితో కలిసి చంద్రబాబు నాయుడును కలిసి దాదాపు గంట పాటు స్థానిక రాజకీయ పరిస్థితులపై చర్చిం చారు. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ తనకు ఒంటిమిట్ట మండలం, సిద్దవటం మండలం, నందలూరు మండలం, రాజంపేట మండలం, వీరబల్లె, సుండుపల్లె మండలాల్లో సామాజిక బంధువర్గం, పరిచయాలు పెద్ద ఎత్తున ఉన్నా యని చంద్రబాబుకు వివరిం చారు. చంద్ర బాబు నాయుడు కూడా తన ఫైల్‌ను తెప్పించుకొని దాదాపు 20 నిముషాల పాటు క్షుణ్ణంగా పరిశీ లించి మధుసూదన్‌రెడ్డికి రాజకీయ భవిష్యత్ ఉందని తెలుగుదేశం పార్టీ ఏమి చెబితే అది తూచ తప్పకుండా పాటించాలన్నారు. మధు సూదన్‌రెడ్డికి రాజంపేటలోనే కాకుండా కడపలో కూడా తన బంధుమిత్రులు, బలగం ఎక్కువగా ఉందని ఈయనను రాజకీయంగా సలహాలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ముఖ్యంగా మధుసూదన్‌రెడ్డికి ఒంటిమిట్ట, సిద్దవటం మండ లాల్లో పెద్దఎత్తున బంధువర్గం, స్నేహితులు ఉన్నారన్నారు. రాబోవు రోజుల్లో టీడీపీ విజ యం సాధిస్తుందని చంద్రబాబు ముఖ్య మం త్రి అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

యువగళం ముగింపు సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగలం పాద యాత్ర ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తా మని టిడిపి కడప నియోజకవర్గం మాజీ ఇంచార్జి అమీర్ బాబు, సీనియర్ నాయకులు ఆలం ఖాన్ పల్లె లక్ష్మిరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మన్మోహన్ రెడ్డి, జనసేన జిల్లా ఇన్చార్జి సుంకర శ్రీనివాస్, కార్పొరేటర్ ఉమాదేవి లు మాట్లాడు తూ యువగలం ముగింపు కార్యక్రమానికి తండోపతం డాలుగా నాయకు లు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావా లని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో చీకటి పాలన సాగుతుందని విమర్శించారు. మంత్రులు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీలకు పదవులు ఉన్నాయి గాని అధికారాలు లేవని తెలిపారు. అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి వ్యక్తిని భరించే స్థితిలో ప్రజలు లేరని పేర్కొన్నారు. మోడీ, కేసీఆర్ మద్దతు, ప్రతిపక్ష పార్టీల ఓట్లు చీలడంతో జగన్మోహన్ రెడ్డికి 151 సీట్లు వచ్చాయని పేర్కొన్నారు. ఈసారి ఓట్లను చీలకుండా చూస్తామని చెప్పారు. అన్ని రకాల చార్జీలు పెంచారని విమర్శించారు. తుఫాన్ బాధితులను ఆదుకోవడంలో సీఎం విఫలమయ్యారని చెప్పారు. జన సునామీలో జగన్మోహన్ రెడ్డి కొట్టుకుపోతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, జయరామిరెడ్డి, నవీ కోట శీను, నజీర్ అహ్మద్, మామిళ్ళ శివ, బీదోళ్ల స్వర్ణ లత, చిప్పగిరి మీనాక్షి, నిర్మల, చంద్రకళ, మల్లీశ్వరి నాయకు లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

50 కుటుంబాలు టిడిపిలోకి చేరిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి వస్తున్న క్రేజ్ ని చూసి ఓర్వలేక పోతున్నాడు ఎమ్మెల్యే అంజాద్ భాష. కడప నగరాభివృద్ధి గాలికి వదిలేశాడు. కడప నగరంలో వైఎస్ఆర్సిపి దౌర్జన్యాలు, ఆరాచకాలు చూసి నగర ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. నగరంలో ఎక్కడ చూసినా తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు. నగరంలోని ఏ వీధికి, ఏ సందుకి వెళ్లిన రోడ్లు కాలువలు వేయలేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక మహిళ ప్రజల్లోకి వెళుతుంటే ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతు న్నారు. రాబోయే ఎన్నికల్లో ఎక్కడ ఓడిపోతానని అంజాద్ బాషా కు భయం పట్టుకుంది. కడప కమిషనర్ పుణ్యమా అని కడప అభివృద్ధి జరుగుతోంది. అంజాద్ బాషా వల్ల అభివృద్ధి శూన్యం. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ నాయకుల పైన బురద చల్లడం మానేసి నగర అభివృద్ధి కోసం దృష్టి పెట్టాలని టీడీపీ ఇన్‌చార్జి ఆర్.మాధవి అన్నారు.ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి,రాజు,గంగిరెడ్డి, రామచంద్ర రెడ్డి,రాజ రెడ్డి,భరత్ రెడ్డి,జాకీర్, పాలం పల్లె సుబ్బారెడ్డి, రాజశేఖర్, చంద్రబాబు, జామీల్, పాల్గొన్నారు.

మోకాళ్ళ అరుగుదలకు ఆపరేషన్ అవసరం లేదు

షీ సంస్థ నిర్వాహకురాలు డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి-డాక్టర్ పూర్ణ రాజేశ్వరి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలో ఉన్న షీ యోగ కేంద్రం మరియు సురక్ష ఆయుర్వేద సంస్థ ఆధ్వర్యంలో ఆయుర్వేదం పై ఉచిత అవగాహన సదస్సు మరియు మోకాళ్ళ నొప్పులకు చికిత్సలు విజయవంతంగా నిర్వహించబడినవి అని షీ సంస్థ నిర్వాహకురాలు డాక్టర్ పివిఎస్ లక్ష్మి పత్రికా ముఖంగా తెలియజేశారు. విజయవాడ నుంచి డాక్టర్ పూర్ణ రాజేశ్వరి మోకాళ్ళ అరుగుదలకు ఆపరేషన్ అవసరం లేని ఆయుర్వేద పంచకర్మ చికిత్సల గురించిన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 30 మంది పైన హాజరై మోకాలు నొప్పులు ఎందుకు వస్తున్నాయి అధిక బరువుకు గల కారణాలు ఏంటి ఎలా నివారించుకోవాలి హార్ మోనెల్ ప్రాబ్లమ్స్ కూడా ఆయుర్వేద పంచకర్మ చికిత్సలతోటి ఎలా తగ్గించుకోవాలి. ముఖ్యంగా మోకాళ్ళ నొప్పులు ఉన్నవాళ్ళకి నొప్పులు సులభంగా ఇక్కడ సెంటర్లోనే చికిత్స చేసి తగ్గేలాగా జరిపిస్తున్నారు. అలాగే పంచకర్మ చికిత్సలు వలన మోకాళ్ళ అరిగిపోయిన లేకపోతే అధిక బరువు ఉన్న నడుము అరిగిపోయిన మెడ అరిగిపోయిన వారికి కూడా చాలా చక్కగా చేయించుకోవచ్చునని డాక్టర్ పూర్ణ రాజేశ్వరి అవగాహన కల్పించడంతో పాటుగా ఆహారం గురించి ఆహారములో తీసుకోవాల్సి జాగ్రత్తలు గురించి తెలిపారు. వాటితో పాటుగా మంచి యోగ ఆసనాలు కూడా కొన్ని ప్రాణాయామాలు ఆసనాలు చేసుకుంటే కచ్చితంగా మోకాలు అరుగుదను రాకుండా జాగ్రత్త పడొచ్చునన్నారు. దాంతో పాటుగా మోకాలు అరుగుదల వచ్చి నొప్పులతో ఉన్న వాళ్ళకి ఇక్కడే కొన్ని మంచి ట్రీట్మెంట్ తో నొప్పులు తగ్గే లాగా ట్రైనింగ్ ఇచ్చి అందరికీ కూడా ఉపయోగపడేలాగా చేశారు ఎక్కువగా ఉన్నవాళ్లు విజయవాడకు వచ్చి మోకాళ్ళ అరుగుదల కు సురక్ష ఆయుర్వేద పంచకర్మ సంస్థ అనేది విజయవాడలో గత 40 సంవత్సరాలుగా జరుగుతుంది ముఖ్యంగా ఆపరేషన్ అవసరం లేకుండ ఎటువంటి ప్రాబ్లమ్స్ కైనా నొప్పుల దగ్గర నుంచి డయాబెటిక్ ఫుట్ వరకు కూడా 20 రకాల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చేయడంలో సిద్ధహస్తులుగా ఉన్నామని తెలియజేశారు పీలేరు పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతినెలా జరిగే ఈ క్యాంపుకు హాజరై నిత్యము మన షీ దివ్య యోగ విద్యాలయంలో జరిగే ట్రీట్మెంట్ ద్వారా స్వాంతన పొందవచ్చునని తెలియజేశారు.

రోడ్డు పనులు ప్రారంభించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని దమ్మనపల్లె గ్రామపంచాయతీ సుంకేసుల పల్లె గ్రామానికి సిసి రోడ్లు పనులను టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్ రాజ్యసభ సభ్యుడైన సీఎం రమేష్‌తో మాట్లాడి ఎంపీ గ్రాంట్ నుండి 10 లక్షల రూపాయలు శాంక్షన్ చేశారు. సోమవారం నూతన రోడ్డు పనులను భూమి పూజ చేసి ప్రారంభించిన మండల అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్ దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చేయలేని పని గ్రామానికి రోడ్డు నిర్మించుట కొరకు సహకరించిన సీఎం రమేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం బోర్డు మెంబర్ సీత వెంకటసుబ్బయ్య, తెలుగు యువత మండలాధ్యక్షుడు సీత బాలాజీ, టిడిపి నాయకులు బ్రహ్మయ్య, జనార్ధన్, శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మానవత సంస్థకి విరాళం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మానవత సంస్థకు పీలేరుకు చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ జీ . ముని రత్నయ్య మనుమరాలు జి హేశిత (తండ్రి ఉదయ్)పుట్టినరోజు సందర్భంగా మానవత సంస్థకి రూ.5000 విరాళం అందజేశారు. ప్రతి సంవత్సరం బాలిక పుట్టినరోజు సందర్భంగా ఏదో ఒక సంస్థకు విరాళం ఇవ్వడం ఆనవాయితీగా వస్తూ సోమవారం వారి కుటుంబ సభ్యులచే మానవత సంస్థకు అందజేశారు. సేవా కార్యక్రమాల్లో అగ్రగామిగా ఉంటూ పలు కార్యక్రమాలు చేస్తున్న మానవతను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

జగన్ పాలనలో మైనారిటీలకు స్వర్ణ యుగం

రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

విశాలాంధ్ర-కలికిరి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన ముస్లిం మైనారిటీలకు స్వర్ణయుగమని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. సోమవారం ఆయన స్థానిక ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రం, గ్రంథాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని ఒక విధానంగా అమలు చేస్తున్నది వైసీపీ ప్రభుత్వమేనని, గత తెలుగుదేశం పాలనలో సామాజిక న్యాయం మాటలకే పరిమితమైందన్నారు. టీడీపీ పాలనలో మైనారిటీ మంత్రి లేకుండా నాలుగున్నరేళ్లపాటు ప్రభుత్వాన్ని నడపగా, సీఎం జగన్మోహన్ రెడ్డి తొలి క్యాబినెట్ లోనే మైనారిటీలకు అత్యున్నతమైన ఉపముఖ్యమంత్రి పదవిని ఇచ్చారని, అలాగే శాసనమండలిలో డిప్యూటీ చైర్ పర్సన్ పదవిని ఇచ్చారన్నారు. నలుగురిని ఎమ్మెల్యేలుగా, మరో నలుగురిని ఎమ్మెల్సీలుగా చేయడమే కాకుండా, 13 రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవులను మైనారిటీలకు ఇచ్చారని , మసీదుల మౌజన్లు, ఇమామ్ ల వేతనాలను పెంచడం జరిగిందన్నారు. ఉర్దూ భాషను రాష్ట్రవ్యాప్తంగా ద్వితీయ అధికార భాషగా అమలు చేసిన ఘనత కూడా సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అంతేకాకుండా కార్పొరేషన్లు, మున్సిపాలిటీల చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ల డైరెక్టర్ల పదవులు తదితర రాజకీయ పదవుల్లో సముచిత స్థానాన్ని కల్పించి మైనారిటీలను గుండెలో పెట్టుకున్న నేత సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. ముస్లిం మైనారిటీలు వైసీపీని ఆదరిస్తూ, సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలకు అండగా నిలుస్తారన్నారు. టీడీపీ మోసాలను, మాయ మాటలను ముస్లింలు ఎప్పటికీ నమ్మరని తెలిపారు.

అంగన్వాడీలచే ఆర్డీవో కార్యాలయం ముట్టడి

విశాలాంధ్ర-రాజంపేట : అంగన్వాడీలు చేపడుతున్న రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా సోమవారం సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయం ఎదుట ర్యాలీ నిర్వహించి అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు కార్యాలయాన్ని ముట్టడి చేశారు. మొదట ఆర్డీవో కార్యాలయం నుంచి ఫ్లై ఓవర్ మీదుగా ర్యాలీ చేపట్టి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పీ.సీ నరసింహులు, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు మహేష్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎస్ రాయుడు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమణ, కార్యదర్శి నరసింహ సర్వేపల్లి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పందికాళ్ళ మణి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పెంచలయ్య లు కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపి మాట్లాడుతూ మహిళలను రోడ్ల మీదకు లాగిన పాపం ప్రభుత్వాన్ని కట్టి కుడుపేస్తుందని, తమ డిమాండ్లు నెరవేర్చే వరకు ఎంతకాలమైనా పోరాటం కొనసాగి స్తామని, రానున్న ఎన్నికలలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ ఏరియా కార్యదర్శి శివరామ కృష్ణదేవరా, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి సికిందర్ తో పాటు రాజంపేట, రైల్వే కోడూ రు, చిట్వేలి ప్రాజెక్టుల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వేతనాలకై పారిశుద్ధ్య కార్మికుల నిరసన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండలంలోని కలమల్ల గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు సోమవారం స్థానిక సచివాలయం వద్ద నిరసనకు దిగి బైఠాయించారు. గత కొన్ని మాసాలుగా తమకు వేతనాలు ఇవ్వకపోవడంతో తాము ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి సాంబశివారెడ్డిని వివరణ కోరగా వేతనాలకు సంబంధించిన బిల్లుల నమోదు ప్రక్రియ పూర్తి చేశామని సర్పంచ్ సంతకం కాగానే బిల్లులు మంజూరవుతాయని వివరించారు.రెండు మూడు రోజుల్లో కార్మికుల సమస్యకు పరిష్కారం లభించనుందని పేర్కొన్నారు.

పుట్టా సమక్షంలో టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : దువ్వూరు మండలం మాచనపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మలసాని వెంకటరమణ, యం.నడిపి ఓబయ్య, యం.శ్రీనివాసులు, యం.సుదర్శన్, యం.పుల్లయ్య, పుల్లగూర తిరుపెలయ్య.పి వెంకట రమణ తదితరులు సుమారు 60కుటుంబాలు టిడిపిలో మైదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ ,మరియు మాజీ టిటిడి చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరడం జరిగినది. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ నాయకుల చేస్తున్న దౌర్జన్యాలు, ప్రభుత్వ పనితీరు నచ్చక మా పార్టీ లో చేరడం జరిగినది.పార్టీ లో చేరిన వారికి పార్టీ,నేను అండగా ఉంటామని, కష్టపడే వారికి విలువ ఎప్పుడు ఉంటుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొర్రెడ్డి వెంకట రమణారెడ్డి,సాకం రామ సుబ్బారెడ్డి, శాకం నాగేశ్వర రెడ్డి,రాంబాబు, సంజీవరెడ్డి ఉస్సేన్ సా టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్లలోని ఆర్.సి.ఎం. చర్చ్ విచారణ పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన 245 మంది వృద్ధులకు ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్.గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు క్రిస్మస్ నూతన సంవత్సరాలను పురస్కరించుకొని ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. వాటిని సంస్థ ప్రతినిధులు జి.శ్రీకాంత్ రెడ్డి, ఎల్. ప్రసాద్రెడ్డిలు వృద్ధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు రెవరెండ్. ఫాదర్. విజయభాస్కర్ మరియు సహాయక గురువులు రాజేంద్ర మరియు గ్రామాల నుండి వచ్చిన వృద్ధులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నియోజికవర్గంలోని హౌసింగ్ బోర్డులో టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సతీమణి మౌనికారెడ్డి, అక్క హరితలు బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన ముందస్తు మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, గౌస్, పట్నం మాబాష, మెల్లల బాస్కర్‌రెడ్డి, రాజుపాళెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, హెటల్ మధు, ఓబులేసుతో పాటు నందమూరి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

'బోనే'వారి గృహ ప్రవేశ వేడుకలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక కడప రోడ్డు లోని మైహోమ్ కాలనీలో ప్రముఖ వ్యాపారవేత్త బోనె విశ్వప్రసాద్ నాయుడు, నిర్మల దంపతులు నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశ వేడుక సోమవారం ఘనంగా జరిగింది. తొలుత శ్రీ రమా సమేత సత్యనారాయణ స్వామి వ్రతం భక్తిశ్రద్ధలతో జరిగింది. కార్యక్రమం లో జమ్మలమడుగు శాసనసభ్యులు డా.మూలె సుధీర్‌రెడ్డి, ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొని ప్రసాద్‌నాయుడు కుటుంబీకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక వ్రత పూజలో వీరు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే కొద్దిసేపు అక్కడే గడిపి మాట్లాడడం కనిపించింది. ఇటీవల రైతులు సాగు చేసిన పంటల స్థితిగతులపై ఆయన ఆరా తీశారు. కొద్దిపాటి వర్షమైనా కురవకపోతే శనగపంట పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని పలువురు రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అలాగే స్థానిక నాపరాళ్ల యజమానులతో కూడా ఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌నాయుడు ఆహుతులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. రాజకీయ, వ్యాపార ప్రముఖులు, ప్రసాద్ నాయుడు స్నేహితులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులుగా మందా శివయ్య

విశాలాంధ్ర-రాజంపేట : ఎం ఎస్ పి అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా రాజంపేటకు చెందిన మందా శివయ్యను ఏక గ్రీవంగా ఎన్నుకు న్నారు. ఎమ్మార్పీ ఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం రాయచోటి లోని ఎన్జీవో కార్యాలయంలో ఎం ఎస్ పి రాష్ట్ర అధికార ప్రతినిధి నరేంద్ర, అన్నమయ్య జిల్లా ఇన్చార్జి రాజు, కడప జిల్లా ఇన్చార్జి శివయ్య, చిత్తూరు జిల్లా ఇన్చార్జి వెంబలి రాధాకృష్ణల ఆధ్వర్యంలో ఎం ఎస్ పి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా జాతి కోసం తాను చేసిన సేవలను గుర్తించి మందా శివయ్యను అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎం ఎస్ పి రాష్ట్ర అధికార ప్రతినిధి నరేంద్ర తెలియజేశారు. మందా శివయ్య మాట్లాడుతూ తనపై విశ్వాసంతో తనను జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ బాధ్యతలు అప్పగించి నందుకు జాతి అభ్యున్నతి కోసం పాటుపడతానని తెలిపారు. ఈ అవకాశం రావడానికి కృషి చేసిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి చేమూరు వెంకటేష్, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

బహుజన సమాజ్ పార్టీని ఆదరించండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్థానిక కడప నియోజక వర్గం లో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కడప జిల్లా ఇన్చార్జి కానుకదానం మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిసెనపల్లి ఓబయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి బిఎస్పి కార్యక్రమాన్ని ఈరోజు 15వ డివిజన్ సరోజినీ నగర్లో ప్రారంభించి ప్రజలకు బహుజన సమాజ్ పార్టీ యొక్క సిద్ధాంతాలను అలాగే బహుజన సమాజ్ పార్టీ యొక్క అవశ్యకతను బహుజన్ సమాజ్ పార్టీ ఎన్నికల గుర్తైనా ఏనుగు గుర్తును, ఆ ప్రాంత సమస్యలను తెలుసుకొని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అయినటువంటి బహుజనులు మనువాద పార్టీలు ఇచ్చే మందుకు బిర్యాని కి కలబొల్లి మాటలకు లోను కాకుండా మన భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాబోవు ఎలక్షన్ లో మీ యొక్క అమూల్యమైన ఓటును ఏనుగు గుర్తుపై వేసి మన భారత రాజ్యాంగాన్ని బహుజనుల భవిష్యత్తును కాపాడగలరని తెలియజేయడమైనది, బహుజన సమాజ్ పార్టీని కడప నియోజకవర్గంలోఆదరించాలని కోరడమైనది.

ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి: ఎస్టీయు

విశాలాంధ్ర- కలసపాడు : మండలంలోని ఎగురామపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు విద్యా, ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ప్రణాళిక బద్ధంగా చదివి గలిగితే విజయం తప్పకుండా వరిస్తుందన్నారు. ఉన్నత చదువులకు 10వ తరగతి కీలక మెట్టు అన్నారు. తాము చదువుతున్న రోజుల్లో సరైన అవగాహన లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నే వాళ్ళమని, నేడు అలాంటి పరిస్థితులు ఏమీ లేవని పేర్కొన్నారు. సమాజ సేవలో ముందుండే వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి విద్యార్థుల భవిష్యత్తు కోసం స్వయంగా కెరీర్ గైడెన్స్ పుస్తకాన్ని రూపొం దించి, జిల్లా అంతటా ప్రభుత్వ పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఆ సంస్థలో తాను ఒక గౌరవ సలహా దారులుగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం తన అదృష్టం అన్నారు. సంస్థ వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి మా సంస్థ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలియజేశారు. లక్ష్యం లేని జీవితం తెగిపోయిన గాలిపటం వంటిదని, తమ లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పదో తరగతి చదువుతున్న 66 మంది విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్.కమాల్, ఉపాధ్యా యులు సత్యం, శ్రీనివాసులు, బ్రహ్మారెడ్డి, గురయ్య,తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంజరు భూములు వివరాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలంలోని బంజరు భూముల వివరాలు ఇవ్వాలని ఏపిదళిత వేదిక సిద్దవటం మండల అధ్యక్షు లు బత్తల శివకుమార్ తహ సీల్దార్ లక్ష్మీదేవిని సమాచార హక్కు చట్టం ద్వారా కోరారు. మండలకేంద్రమైన సిద్దవటంలో సోమవారం వారు మాట్లాడుతూ మండలంలోని కడపాయపల్లి హరిజనవాడ వద్ద 125 ఎకరాల డికెటి భూమి ఉండ గా, ఖాజీపల్లి సర్వే నెంబర్ 440 లో దాదాపు 200 ఎకరాలు, లింగం పల్లిలో దాదాపు 65 ఎకరాల డికెటి భూమి ఉంద న్నారు. సిద్దవటం మండలంలోని పెన్నాన ది ఒడ్డున వ్యవసాయ యోగ్యత కలిగిన పోరంబోకు భూములు భూస్వాముల అధీనంలో ఉన్నా యన్నారు. ఆయా వివ రాలు సమాచార హక్కు చట్ట ప్రకారం జారీ చేయ వలసినదిగా కోరామన్నారు. ఏపి దళిత వేదిక సిద్దవ టం మండల కమిటీ ఆమోదించిన తీర్మానం ప్రకా రం సిద్దవటం మండలంలో దాదాపు 20 గ్రామాలు నదీ పరివా హక ప్రాంతము లో నివసించుచున్నా రన్నారు. కానీ, నదీ పోరంబోకు భూములు 20 గ్రామాల్లో దళితులకు ఒక సెంటు కూడా ఆక్రమించుటకు వీలు లేకుండా అగ్రవర్ణ భూస్వాములు ఆక్రమించుకొని సాగు చేసుకొనుచున్నా రన్నారు. మండలంలోని బంజరు భూములు అక్రమం గా ప్రభుత్వ నిబంధనలు ఏపి అసైన్మెంట్ చట్ట ప్రకారం భూములు పంపిణీ జరగ కుండా రాజకీయ పలుకబడి కలిగిన సంపన్నుల అధీనంలో పదులకొద్దీ ఎకరాలు ఉన్నాయన్నారు. కానీ అక్కడ బంజరు భూమిని పొందే అర్హత ఉన్న ఎస్సీ, ఎస్టీ వారికి భూములు, పట్టాలు ఇవ్వలేదన్నారు. మండలం లోని బంజరు భూముల వివరాలు ఇవ్వాలని తహసీల్దార్ లక్ష్మీదేవిని కోరామన్నా రు. ఈ కార్యక్రమంలో పాలెం నారా యణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ కుమా ర్, ఉపాధ్య క్షులు లక్ష్మీ నరసింహ, చలపతి, ఈశ్వరయ్య లు పాల్గొన్నారు.

సెల్ టవర్ నిర్మాణాన్ని తక్షణమే రద్దు చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర-గోపవరం : ప్రజలకు అనేక అనా రోగ్య సమస్యలు కల్పించే సెల్ టవర్ నిర్మాణానికి ఇచ్చిన అనుమతు లను తక్షణమే రద్దుచేసి ఈ 15 ఎకరాల ప్రభుత్వ భూమిలో పది రోజులు లోపు అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటం నిర్వహించి మేమే ఇండ్ల స్థలాలను పంచుతా మని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ హెచ్చరించారు. సోమవారం ఉదయం సిపిఐ గోపవరం మండల సమితి ఆధ్వర్యంలో సంబంధిత సెల్ టవర్ నిర్మాణం జరుగు తున్న ప్రదేశాన్ని ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమిని వారు తమ పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని పిపి కుంట వద్ద ఉన్న సర్వేనెంబర్ 1557లో ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిని గత మూడు నెలల క్రితం జరిగిన ప్రజా పోరాటాల సందర్భంగా ఆ భూమిలో మండలంలోని అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామని ప్రస్తుత ఆర్డీవో పేదలకు హామీ ఇచ్చారని, కానీ నేడు ఆ భూమిలో సెల్ టవర్ నిర్మాణాలను ఎలా చేపట్టడానికి అనుమతులు ఇచ్చారని వారు ప్రశ్నించా రు. కొంతమంది అధికారులు నిర్లక్ష్యం కొంతమంది రాజకీయ నాయకుల లోపా యికారి ఒప్పందం వల్లనే ఇదంతా జరుగుతున్నదని వారు ఘాటుగా విమర్శిం చారు. గతంలో ఆర్డీఓ ఇచ్చిన హామీని ప్రజలు గట్టిగా నమ్మారని, నేడు ఇలా సంబంధిత ప్రదేశంలో సెల్ టవర్ నిర్మాణం జరుగుతుండడంతో రెవిన్యూ అధికారులు ఇచ్చిన హామీల పట్ల మండల ప్రజలు విశ్వసించడం లేదని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపి పది రోజులు లోపు అర్హులైన ప్రతి పేదవానికి రెండు సెంట్లు స్థలం చొప్పున కేటాయించి ఇంటి స్థలాలు మంజూరు చేసి పట్టాలు ఇవ్వాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పేదలకు కలిసి సెల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకొని సంబంధిత స్థలంలో ఎర్రజెండాలు పాతి సిపిఐగా ఇంటి స్థలాలు పంచుతామని వారు హెచ్చరించారు. ఈ పర్యటనలో సిపిఐ బద్వేల్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య, జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకట రమణ, ఏరియా కార్యవర్గ సభ్యులు నరసింహ,నాగేష్, ఖాదర్బాషా, పెంచలయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

12వ రోజు పల్లె పల్లెలో రితీష్ పాదయాత్ర

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బద్వేల్ టిడిపి యువ నాయకులు రితీష్ కుమార్ రెడ్డి పాదయాత్ర సోమవారానికి 12 రోజుల కుచేరింది.కడప జిల్లా బద్వేలు నియోజకవర్గంలో బద్వేలు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రితీష్ కుమార్ రెడ్డి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు తలపెట్టిన పల్లె పల్లెకు పాదయాత్ర 12వ రోజుకు చేరింది. బి కోడూరు మండలం లోని పాయలకుంట్ల క్యాంపు నుండి రామచంద్రపురం, ఆనంవారిపల్లె, అక్కు పాలెం ,రామ సముద్రం, మరాటిపల్లి, అంకన్న గొడుగునూరు క్యాంపు వరకు కొనసాగింది. బి కోడూరు మండలం టిడిపి మండల అధ్యక్షుడు ఓ.రామచంద్ర రెడ్డి.,రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఓ రమణారెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు గోడి రమణారెడ్డి ఆధ్వర్యంలో భారీగా ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, అభ్యర్థి బొజ్జ రోశన్న, టిడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి యసమల సుధాకర్ ,మాజీ శ్రీశైలం బోర్డ్ మెంబెర్ సీత వెంకటసుబయ్య, పోరుమామిళ్ల మాజీ ఎంపీటీసీ హిమమహసేన్, టీడీపీ మైనార్టీ సెల్ ఇమామ్ ముసిబా, టిడిపి నాయకులు పెద్ద బాలయ్య, రామసుబ్బారెడ్డి,రామమోహన్ రెడ్డి,వెంకట సుబ్బారెడ్డి,సీత బాలాజీ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అన్నమాచార్య అధ్యాపకునికి అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం

విశాలాంధ్ర - రాజంపేట: బోయనపల్లిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలోని ఈసీఈ విభాగం లో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచే స్తున్న డాక్టర్ ఎన్ మెర్రిన్ ప్రసన్న కుమార్ కు అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డును నోవల్ రిసెర్చ్ అకడమీ, పాండిచ్చేరి వారు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మెర్రిన్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ తాను సిమెంట్ పరిశ్రమలో విడుదలయ్యే ఉద్గారాలను తగ్గిస్తూ, సిమెంట్ నాణ్యతను పెంచే పరిశోధనను చేసి, పరిశోధన పత్రం సమర్పించినందుకు గాను నోవల్ రీసెర్చ్ అకాడమీ వారు ఈ అవార్డును ప్రధానం చేయడం జరిగిందని డాక్టర్ మెర్రిన్ ప్రసన్న కుమార్ తెలియజేశారు. డాక్టర్ మెర్రిన్ ప్రసన్న కుమార్ కు ఈ అవార్డు రావడం పట్ల కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, చైర్మన్ డాక్టర్ సి రామచంద్రారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి, వైస్ చైర్మన్ చొప్పా యల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ నాగరాజు, సివిఈ విభాగాధిపతి డాక్టర్ ఎం సుబ్బారావు, డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకేతర సిబ్బంది డాక్టర్ ఎన్.మెర్రిన్ ప్రసన్న కుమార్‌ను అభినందించారు.

పెద్దలను గౌరవించాలి

ప్రధానోపాధ్యాయులు శివరాం

విశాలాంధ్ర- యర్రగుంట్ల : విద్యార్థులు పెద్దల పట్ల గౌర వ భావాన్ని పెం చుకోవడం ద్వా రా క్రమ శిక్షణ అలవరచుకోవాలని మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాం సూచించారు. సోమ వారం పాఠశాలలో తానా వారి అమ్మా నాన్న గురువు పద్యాక్షణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో సుమారు వంద దేశాల్లో ఉన్న తెలుగు సంఘాల సమన్వయంతో వందే విశ్వమాతరం పేరుతో చిగురుమళ్ల శ్రీనివాస్ నేతృత్వంలో కొనసాగుతున్న శాంతి సద్భావన యాత్రలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వీటి వివరాలను తానా పూర్వ అధ్యక్షులు తాట్లారి జయశేఖర్ వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా పది లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆయన గుర్తుచేశారు. ఇందులో భాగంగా పోట్లదుర్తి విద్యార్థులు చిగురుమళ్ల శ్రీనివాస్ రచించిన అమ్మశతకం, నాన్న శతకం, గురువుశతకాలలోని పద్యాలను కంఠస్తం చేసి 60 మంది సామూహిక గానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివరాం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడగా సమన్వయకర్త అమృత వల్లితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ వీరభద్రస్వామిని దర్శించుకున్న డాక్టర్ యర్రపురెడ్డి ఏరుకుల రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు, ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు చీఫ్ డాక్టర్ గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన, హైదరాబాదులోని ఎమ్మెల్యేస్ కాలనీ, రిక్రియేషన్ సెంటర్ కు 24-09-2023 తేదీ జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎన్నికైన, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ఉమ్మడి రాయచోటి నియోజక వర్గం నుండి మొట్టమొదటి ఎమ్మెల్యే స్వర్గీయ యర్రపురెడ్డి ఆదినారాయణ రెడ్డి మూడవ కుమారుడు డాక్టర్ ఏరుకులరెడ్డి (డాక్టర్ వైవైరెడ్డి) రాయచోటి వీరభద్రస్వామిని సోమవారం ఉదయం దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఆయన ఎన్నికలలో గెలిచిన తరువాత మొట్టమొదటి సారి సొంత ప్రాంతానికి వచ్చిన సందర్భంగా దైవ దర్శనం చేసుకోవడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి వీరభద్రస్వామి దేవాలయం వెయ్యి సంవత్సరాల చరిత్ర గల గొప్ప పుణ్యక్షేత్రమని, ఈ దేవునికి మొదటి నుండి తెలుగు నాటే కాకుండా కన్నడనాట కూడా విశేషంగా భక్తులు ఉన్నారని కొనియాడారు. జన్మతః ఈ ప్రాంతీయులు ఎక్కడ ఉన్నా ఇక్కడికి వచ్చినప్పుడల్లా రాచరాయుని దర్శనం చేసుకోవడంతో గొప్ప అనుభూతి మిగులుతుందన్నారు.ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ పోలంరెడ్డి విజయమ్మ, ఇవో దేవిరెడ్డి వెంకటరమణ రెడ్డిలు ఆలయ సంప్రదాయం ప్రకారం మర్యాదలను పాటించి వీరబ్రహ్మేంద్రస్వామి చిత్రపటాన్ని ఆయనకు అందజేసారు. ఈయనతో పాటు రాయచోటి మున్సిపల్ వైస్ చైర్మన్ పోలంరెడ్డి దశరథరామిరెడ్డి, రాయచోటి సీనియర్ డాక్టర్ కె.సత్యనారాయణరెడ్డి దంపతులు, రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, శిబ్యాల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్య కాలిబాటకు వైయస్ హయాంలోనే కదలిక వచ్చింది

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: తెలుగు పద కవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమయ్య నడిచిన తిరుమల కాలిబాట అభివృద్ధికి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నాడు టిటిడి బోర్డును ఆదేశించడం జరిగిందని ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం కుక్కలదొడ్డి గ్రామపంచాయతీ కేంద్రంలోని కేశవరెడ్డి స్కూల్ వద్ద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అమర్నాథ్ రెడ్డి చేపట్టిన 21వ తిరుమల మహా పాదయాత్రకు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాళ్లపాక అన్నమా చార్యులు నడిచిన అన్నమయ్య కాలిబాటలో గోవింద నామ స్మరణలతో ఆకేపాటి అమర్నాథరెడ్డి 21వ తిరుమల మహాపాదయాత్ర చేపట్టారన్నారు.ప్రజలు సుఖశాంతులతో ఉండాలని పాదయాత్ర చేపట్టారన్నారు. అన్నమయ్య కాలిబాట అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి టిటిడి బోర్డును ఆదేశించారన్నారు. వెంకటేశ్వరస్వామి కోర్కెలు తీర్చడంతో స్వామి దర్శనం కోసం అమర్ నాథ్ వెంట భక్తులు ప్రతి ఏటా పెరిగిపోతున్నారన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల విజయేందర్ రెడ్డి (అలియాస్ నాని) మాట్లాడుతూ జడ్పీ చైర్మన్ వెంట రైల్వేకోడూరు మీదుగా తిరుమల మహా పాదయాత్రలో అన్నమయ్య కాలిబాటలో నడిచి వెళ్లి స్వామి వారిని దర్శించుకోవడం మహాభాగ్యం కలిగిందన్నారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఎంపిటిసి పందేటి జనార్దన్ రాజు, కుక్కలదొడ్డి సర్పంచ్ బండి పూర్ణమ్మ,రమణ,వైసిపి నాయకులు తొండం రాజేంద్ర,అంబటి మురళి,ఆదాం సాహెబ్,కంచర్ల రమణారెడ్డి, దామర్ల గణేష్, కొర్లకుంట శంకర తదితరులు పాల్గొన్నారు.

'భవిష్యత్‌కు గ్యారెంటీ' పై దిశానిర్దేశం

శ్రేణులతో 'భూపేష్' భేటీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటిం చిన భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో అంతర్భాగమైన బాండు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వేగం పెంచాలని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ ఆ పార్టీ ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఇందుకోసం క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని భూపేష్ పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ శ్రేణులతో సమావేశం అయ్యారు. రాబోవు రోజుల్లో అనుసరించాల్సిన విధి విధానాలపై భూపేష్ సుదీర్ఘంగా సమాలోచనలు చేశారు. ఇటీవల పార్టీ చేపట్టిన అన్ని కార్యక్రమాలకు ప్రజల నుండి లభిస్తున్న మద్దతు నేపథ్యంలో శ్రేణులు మరింత ఉత్సాహంతో జనం మధ్యకు వెళ్లాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉంటూ చురుకుగా వ్యవహరించాలని భూపేష్ సూచించారు. భవిష్యత్‌కు గ్యారెంటీ పథకాలపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు.

విజయనగరం తరలనున్న పసుపుదళం: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభకు జమ్మలమడుగు నుండి ఆ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలనున్నారు. ఈ ప్రాంతం నుండి ప్రత్యేక రైలు, సొంత వాహనాల ద్వారా వందలాది మంది తెలుగు తమ్ముళ్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి నాయకత్వంలో స్వచ్ఛందంగా విజయనగరం జిల్లా పోలిపల్లెకు తరలివెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు మంగళవారం జమ్మలమడుగు రైల్వే స్టేషన్ నుండి రైలు బయలుదేరి వెళుతుందని ఆ పార్టీ ప్రకటించింది. దీంతో పసుపుదళం కార్యక్రమానికి వెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.

పూర్వపు విద్యార్థుల సమ్మేళనం

23 సంవత్సరాల తరువాత కలయిక

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని రవీంద్రనాథ్ ఉన్నత పాఠశాల లో సోమవారం పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. 2000-02 సంవత్సరానికి సంబం ధించిన విద్యార్థులు సుమారు 23 ఏళ్ల తర్వాత సమావేశమై వారి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. రవీంద్రనాథ్ ఉన్నత పాఠశాల పులివెం దుల ప్రాంతంలో ఈ పేరు తెలియని విద్యార్థి ఉండదు ఎందుకంటే కొన్ని లక్షలమంది విద్యార్థులు ఈ పాఠశాల నుంచి పదవ తరగతి ఉత్తీర్ణత పత్రాన్ని అందుకొని ఉన్నత చదువులు చదివి వివిధ రాష్ట్రాలు, దేశాలతో పాటు, ప్రాంతీయంగా ఉంటూ ఉపాధి లో, ఉపాధి కల్పనలో ఉన్నత శిఖరాలను అధిరోహించి పలువురికి ఆదర్శప్రాయంగా నిలిచి జీవనం సాగిస్తున్నారు. అలాంటి విద్యార్థుల చరిత్ర కలిగిన ఉన్నత పాఠశాలగా రవీంద్ర నాథ్ ఉన్నత పాఠశాల చరిత్ర కలిగి ఉంది. ఎప్పటినుంచో వైయస్ కుటుంబ సభ్యుల ఆశీస్సులతో ఈ పాఠశాల నడుస్తూ ఉంది . నాటి నుంచి నేటి వరకు ప్రతి సంవత్స రం ఎంతో మంది విద్యార్థులు ఈ పాఠశాల నుంచి ఉన్నత చదువులకు బయటి ప్రాంతాలకు వెళుతున్నారు. అలాంటి ఈ పాఠశాల2000-2001 సంవత్సరములో పదవ తరగతి నుంచి బయటికి వెళ్లిన విద్యార్థిని విద్యా ర్థులు 23 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళ నం కార్యక్రమం ద్వారా కలుసుకొని ఆనంద డోలికల్లో మునిగి తేలారు. కల్మషం లేని చిన్ననాటి స్నేహితులు, విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు ఒకరికొకరు కుశల ప్రశ్నలతో ఒకరికొకరు ఈ కార్యక్రమానికి స్వాగతం పలికారు. పులివెందుల పట్టణంలోని కదిరి రింగ్ రోడ్డు లో ఉన్న విజయ గార్డెన్స్ లో ఈ అపూర్వ కార్యక్రమానికి నాంది పలికారు.

ఇకెవైసి గడువు లోపల పూర్తి చేయాలి : తహశీల్దారు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష అదేశాల మేరకు ఇచ్చిన గడువు లోపల ఇకెవైసి పూర్తి చేయాలని తహశీల్దార్ బి. రామమోహన్ సిబ్బందిని ఆదేశించారు.సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన విఆర్ఓ ల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2003 కు ముందు ఇచ్చిన డికెటి భూములన్నింటిని యజమానుల వద్ద సంతకాలు తీసుకుని రెగ్యులర్ చేయాలని ఆదేశించారు.వచ్చే సోమవారం లోపు పూర్తి చేయాలన్నారు.కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్ ను పూర్తి చేయకపోతే ఇబ్బంది పడతారన్నారు.ఓటర్ జాబితా లో చేర్పులు మార్పులు, బోగస్ ఓట్లు తొలగింపుకు, అభ్యంతరాలకు వచ్చిన ఫారం 6, 7, 8 లను క్షుణ్ణంగా పరిశీలించి పెండింగ్ లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో డిప్యూటీ తాసిల్దారు డి అమరేశ్వరి, ఆర్ఐ రాజశేఖర్,ఎన్నికల డిటి ఎ. శిద్దేశ్వర రావు, రీసర్వే డిటి మానస, సర్వేయర్ సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ మల్లి కార్జున రెడ్డి, విఆర్ఓ లు, రెవిన్యూ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా భారత్

విశాలాంధ్ర-రాయచోటి: ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా భారత్ 2047 సంవత్సరానికి నిలుస్తుందని సంబేపల్లె ఎంపీపీ ఆవుల నాగశ్రీ లక్ష్మి తెలిపారు .వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా సోమవారం సంబేపల్లి రౌతు కుంట గ్రామాలలో 17 రకాల సంక్షేమ పథకాల గురించి దేశము సాధించిన సాధించవలసిన లక్ష్యాలు గురించి వ్యాన్ ద్వారా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలచే సంకల్ప ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు నడిస్తే మరింత అభివృద్ధి సాధించవచ్చు అన్నారు. ఉజ్వల పథకం కింద లబ్ధిదారులకు మంజూరైన గ్యాస్ స్టవ్ పంపిణీ చేశారు.వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి ఆయుష్మాన్ భారత్ కార్డ్స్ పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహులు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణు వర్ధన్ రెడ్డి, బిజెపి ఓబీసీ మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రేపన శివప్రసాద్ ,సర్పంచ్ చిదంబ రెడ్డి, ఈవో ఆర్ డి రవీంద్ర ,అధికారులు ప్రజాప్రతి నిధులు వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ దేవరాయలకు ఘన నివాళి

సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తాం..బలిజ సేవాసమితి

విశాలాంధ్ర-మదనపల్లి : బలిజ అభ్యున్నతికి పని చేస్తూనే, కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తూ మదనపల్లె బలిజ సేవాసమితి ముందుకువెళ్తుందని సోమవారం బలిజ సేవాసమితి 30వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణదేవరాయల సర్కిల్ మల్లికార్జున సర్కిల్ లో కృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పూజలు, వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ బలిజ సేవాసమితి ఏర్పాటై 30 ఏళ్లు పూర్తైనట్లు చెప్పారు. ముఖ్యంగా సంఘాన్ని అభివృద్ధి చేయడంతో పాటు కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలిచామన్నారు. కృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ అనంతరం బలిజ కులస్తుల కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నామన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్ బాషాల సహాయ సహకారాలతో మండపాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు విజయలక్ష్మీ భాస్కర్, పగడాల సూర్యనారాయణ, రాజభవన్ రాజా, జంగాల శివరాం, శ్రీరామ రామాంజనేయులు, స్టోర్ మోహన, సూపర్ మార్కెట్ శ్రీనివాసులు, పూల నాగరాజ, బోర్ వెల్ సుధా, తదితరులు పాల్గొన్నారు.

చైతన్య సర్వీసెస్ సొసైటీకి నీటిశుద్ధి యంత్రం వితరణ

– కనకదాస చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరాంధమ గౌడ్

విశాలాంధ్ర-మదనపల్లి :తన భార్య ఎన్.జే.లక్ష్మి పరందామ గౌడ్ జ్ఞాపకార్థం సోమవారం మదనపల్లె పట్టణంలో చైతన్య సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పాఠశాలకు రూ.25 వేలు విలువ చేసే ఆర్ఓ నీటి శుద్ధియంత్రం, వాటర్ డ్రమ్‌ను కనకదాస చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరాంధమ గౌడ్ వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు.పాఠశాల పిల్లలకు మినరల్ వాటర్ మిషన్ కావాలని చైతన్య పాఠశాల యాజమాన్యం తన దృష్టికి తీసుకురావడంతో కనకదాస చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నా సతీమణి జ్ఞాపకార్థం అందజేయడం ఆనందంగా ఉందన్నారు.ప్రస్తుత పరిస్థితులలో చిన్నపిల్లలు ఎదుగుదలకు స్వచ్ఛమైన త్రాగునీరు చాలా అవసరమన్నారు.ప్రస్తుతం సమాజంలో అన్ని కలుషితమైపోయాయన్నారు. చివరికి గాలి,నీరు కలుషితం కావడం మానవాళి మనుగడకు విఘాతంగా మారిందన్నారు.గాలి,నీరు కలుషితం కాకుండా పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.అదేవిధంగా చైతన్య సర్వీస్ సొసైటీ నిర్వాహకులు అందిస్తున్న సేవలు అమోఘమని కితాబునిచ్చారు. భవిష్యత్తులోనూ ఈ సంస్థకు సహాయ, సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.పిల్లల ఆర్యోగాన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్ఓ నీటి శుద్ధి యంత్రాన్ని అందించిన పరంధామ గౌడకు చైతన్య సర్వీస్ సొసైటీ ప్రిన్సిపాల్ కవిత రాణి,డైరెక్టర్ జీవీఎస్ బాబులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయండి :జడ్పిటిసి

విశాలాంధ్ర-గుర్రంకొండ : పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి గడపగడప కార్యక్రమాన్ని మంగళవారం, బుధవారం, గురువారం, గుర్రంకొండ పట్టణంలో విచ్చేసిన సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు అలాగే సమస్యలు ఉంటే వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని తెలిపారు.

అంగనవాడీల దీక్షకు మున్సిపల్ వర్కర్స్, ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్ మద్దతు

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్ : అంగనవాడి అండ్ హెల్పర్స్ యూనియన్ నిరసన దీక్ష కు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్ మద్దతు ప్రకటించారు. సోమవారం నిరవధిక సమ్మెలో పాల్గొన్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాధవ్‌లు మాట్లాడుతూఅంగనవాడి హెల్పర్స్ ఏవైతే అడుగుతా ఉన్నారు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అడుగుతా ఉంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం కు ఏమాత్రం తిరిగి 11వ తేదీన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమ క్షంలో చర్చలు జరిగాయి .ప్రధానమైన డిమాండ్స్ మీద సరైన హామీ రానందున 12వ తేదీ నుండి సమ్మెకు వెళ్లడం జరిగింది 12వ తేదీన మళ్లీ చర్చ లకు పిలిచారు.ఐసీడీస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్ చర్చల్లో కూర్చుని వేతనాలు పెంచేది లేదని సమ్మె విరమించాలని తెలియజేశారు. రాజ్యాంగబద్ధంగా మా హక్కుల కోసం శాంతియుతంగా సమ్మె చేస్తున్నాం ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల తాళాలను ప్రభుత్వ ఉద్యోగులతో బద్దలు కొట్టించి అంగన్వాడి సెంటర్లను తెరిపించే ప్రయత్నం చేస్తున్నారు .అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా గ్రామాల్లోనూ పట్నాల్లోనూ అర్ధరాత్రి పూట తాళాలు పగలగొట్టించి భయభ్రాంతులకి గురి చేసే పద్ధతి సరైంది కాదని తెలియజేస్తున్నామన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారానికి కృషి చేస్తారని అంగన్వాడీ సెంటర్ల తాళా లు పగల గొట్టడం తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు ఇవన్నీ పరిశీలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు నాగరాజు,పృథ్వీరాజ్,వాసు ,నాగరాజు, మస్తాన్, ఓబులేష్,లోకేష్,ఏఐఎస్ఎఫ్, నేతలు సంతోష్, వినయ్, సురేష్ నాయకులు పాల్గొన్నారు.

భక్తి ముసుగులో అయ్యప్ప స్వామి గుడి చైర్మన్ అక్రమాలు

చర్యలు తీసుకోవాలని బహుజన యువసేన నేతలు డిమాండ్

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్ :మదనపల్లి లో వెలిసిన అయ్యప్ప స్వామి గుడి చైర్మన్ రెడ్డప్ప రెడ్డి అన్నదానం పేరిట భక్తులు ఇచ్చే విరాళాలను స్వాహా చేస్తున్నారని, ఆలయంలో అక్రమాలకు పాల్పడుతూ నిరంకుశత్వ ద్వారంలో వెళ్తున్న ఆలయ చైర్మన్ రెడ్డి అప్ప రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం బహుజన యువసేన నాయకులు పునీత్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు నిరసన చేపట్టారు. భక్తుల పేరిట దోపిడీ చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి అప్ప రెడ్డి పై ఎండో మెంట్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బహుజన యువసేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని బహుజన యువ సేన నాయకులు పునీత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీవో మురళికి వినతి పత్రం సమర్పించి ఆలయ కమిటీ చైర్మన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పునీత్, అయ్యప్ప స్వామి భక్తులు మాట్లాడుతూ ఆలయ విశిష్టతను దెబ్బతీస్తున్న చైర్మన్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఆలయానికి వచ్చే భక్తులను అమర్యాదగా మాట్లాడుతూ భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్న రెడ్డిప్ప రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఆలయ నిబంధనలను పాటించని చైర్మన్ వెంటనే ఇంటికి సాగనంపాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు హరీష్, చిరంజీవి, సుధాకర్, బాలు, పూర్ణ, అయ్యప్ప స్వాములు హేమంత్, జీవీ నాయుడు, కేశవ, మల్లే నాయక్, పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

చంద్రబాబును గెలిపించండి:మాజీ ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి 37వ రోజు మున్సిపల్ పరిధిలోని 34వ వార్డులో చేపట్టారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన ముందస్తు మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వారు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. రాష్ట్రం చంద్ర బాబుతోనే అభివృద్ధి చెందుతుందని మళ్లీ చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. పేదలను ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టో చేయూతనిస్తుందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహాశక్తి పథకం కింద 18సంవత్సరాలు నిండిన స్త్రీలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 అందచేస్తామని, అలాగే తల్లికి వందనం పథకం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు అందిస్తామన్నారు. అదేవిధంగా దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. మహిళలకు బస్సు ప్రయాణం ఉచితంగా టికెట్ లేని ప్రయాణం, నిరుద్యోగులకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు అందిస్తామని చంద్రబాబు పేర్కొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటకొండయ్య, నాగ మునిరెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, టప్పా మహబూబ్ బాష, అర్కటవేముల కృష్ణారెడ్డితో పాటు వార్డ్ ప్రజలు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సీఎం కానుక - ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్ : వైద్య, ఆరోగ్య రంగంలో గణనీయమైన మార్పులకు నాంది పలుకుతూ ఆంధ్ర ప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ అమలును పెంపొందించేందుకు సీఎం జగన్ కట్టుబడిఅని మున్సిపల్ చైర్మన్ మనూజ కిరణ్ రెడ్డి ఉన్నారు. బడుగు బలహీన వర్గాల ఆరోగ్యం పట్ల తన ఆందోళనను వ్యక్తం చేస్తూ, సీఎం జగన్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయాలను అందిస్తున్నారు. అందరికి సులభంగా వాడుకునేందుకు, మరింతమందికి లబ్ది చేకూర్చేందుకు ఆరోగ్యశ్రీ యాప్ ఇప్పుడు ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంది.కొత్త ఫీచర్లతో కూడిన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పురోగతిలో ఉన్నందున, పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన కార్పొరేట్ ఆరోగ్య సంరక్షణను అందించడానికి ఏపీ ప్రభుత్వం చురుకుగా పని చేస్తోంది. %రా=% కోడ్‌తో కూడిన ఈ కార్డులు, లబ్ధిదారుని ఫోటో, కుటుంబ యజమాని పేరు, ఫోన్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్‌లో పొందుపరిచిన ఆరోగ్య సమాచారం, ప్రతి ఒక్కటి ప్రత్యేకమైన %రాదీనా ×ణ%తో కూడిన వివరాలు అందులో పొందుపరచి ఉంటాయి.ఈ స్మార్ట్ కార్డులు ప్రతి ఇంటికి చేరేలా చూసేందుకు ఇంటింటికీ పంపిణీ ప్రక్రియ జరుగుతోంది. సమగ్ర ఆరోగ్య వివరాలను చేర్చడం జరుగుతుందని అన్నారు.

కారును ఢీకొన్న లారీ :మాజీ ఎమ్మెల్యే షాజహాన్ భాషా గాయం

విశాలాంధ్ర-మదనపల్లి :జద్చర్ల జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున ఎదురుగా వస్తున్న లారీ వేగంగా ఢీకొంది.ఈ ప్రమాదంలో కారు ధ్వంసం కావడంతో షాజహాన్ భాషకు తీవ్ర గాయాలయ్యాయి.అతనిని చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆసుపత్రిలో స్నేహితులు చేర్పించారు. స్నేహితులు స్పందించడంతో ఆయనకు ప్రాణాపాయం తప్పిందన్న వైద్యులు తెలిపారు.

సమ్మెలోకి ఔట్సోర్సింగ్ ఉద్యోగులు

విశాలాంధ్ర -రామసముద్రం :మండలంలోని సమగ్ర శిక్ష అభియాన్ పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సోమవారం నుండి సమ్మెలోకి వెళుతున్నట్లు తెలిపారు ఈమేకు ఎంఈఓ హేమలతకు వినతిపత్రం అందించారు వీరికి ఫ్యాప్టో నాయకులు మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడచిన మూడు నెలల నుండి జీతాలు లేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు పని తగిన వేతనం కల్పించాలని తమ డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ అన్నమయ్య జిల్లా సహాధ్యక్షులు హేమలత ఎస్ టి యు రాష్ట్ర నాయకులు కదియాలమురళి మండల అధ్యక్షుడు అయుబ్‌ఖాన్ సిఆర్‌పిలు దాము హరి నాగరాజా అనిత సుధాకర్ రెడ్డి శ్రీనివాసులు పాల్గొన్నారు.

కోర్టుకు హాజరైన అఖిలపక్ష నేతలు

విశాలాంధ్ర-మదనపల్లి :అఖిలపక్ష నేతలు సోమవారం కోర్టుకు హాజరయ్యారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి మాట్లాడుతూ ఎంతో చారిత్రాత్మక నైపుణ్యం ఉన్న మదనపల్లిని జిల్లాగా చేయాలని అఖిలపక్షంతో కలిసి చేసిన అందోళనలను ఈ వైసీపీ ప్రభుత్వం నీరుగార్చిం దన్నారు. కనీసం చర్చలకు కూడా పిలవకుండా ఏకపక్షంగా వ్యవహరించిందని మదనపల్లి, వాయల్పాడు,తంబాళపల్లి, పీలేరు, పుంగనూరు నియోజకవర్గ ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఈ వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని నిర్ణయించుకొన్నారని అన్నారు. అలాగే ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన 27 , 2023 యాక్ట్‌ను రద్దు చేయాలని సివిల్ కోర్టులో ఉంటే ప్రజలకు న్యాయం చేకూరుతుందని సివిల్ కోర్టు నుండి తీసివేసి రెవెన్యూ అధికారులకు పట్టం కట్టారు. కాబట్టి రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడులకు లోనవుతుంది కాబట్టి ఆ యాక్ట్ వెంటనే రద్దు చేసి ప్రజలకు, న్యాయవాదులకి న్యాయం చేయాలని అఖిలపక్షం తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, టీడీపీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జె వెంకటేష్, పీటీఎమ్ శివప్రసాద్, టీడీపీ రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్, టీడీపీ రైతు ప్రధాన కార్యదర్శి రాటకొండ మధుబాబు, సిపిఐ కృష్ణప్ప,సిపిఎం మురళి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మెకు డీహెచ్‌పీఎస్ మద్దతు

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీల సమ్మెకు 7వ రోజు ఆంధ్రప్రదేశ్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కానగల మునెయ్య సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలు, అయాలపై నిర్బంధం తక్షణమే ఆపి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారు కోరారు. సోమవారం కడప నగరంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో వారి ఉద్యమానికి మద్దతు పలికి, న్యాయమైన డిమాండ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలను మూసివేసి పోరాటం చేస్తున్నారని, వారి సమస్య పరిష్కరించకుండా ఉండడం దారుణమన్నారు. ఈ సమ్మె పోరాటం ఉధృతం చేస్తే దళిత హక్కుల పోరాట సమితిగా ఆంధ్రప్రదేశ్లో మద్దతుగా నిలుస్తుందన్నారు.

కార్యకర్తలకు ఇన్సూరెన్స్ పత్రాలు అందచేత

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, గృహ సారధులకు, వాలంటీర్లకు అంగన్‌వాడి వర్కర్లకు, సేవకులకు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి అన్సూరెన్స్ పత్రాలను అందచేశారు. పట్టణంలోని 1వ వార్డు సచివాలయంలో వార్డులోని వాలంటీర్లకు, గృహసారధులకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు, కార్యకర్తలకు ఇన్సూరెన్స్ రాష్ట్ర అదనపు కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ పోరెడ్డి నరసింహారెడ్డి తన సొంత నిధులతో దాదాపు 200మందికి ఇన్సూరెన్స్ డబ్బులు జమ చేసి ఆయా పత్రాలను ఎమ్మెల్యే రాచమల్లు ఆధ్వర్యంలో అందచేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రమాదశాత్తు ఎవరైన మరణిస్తే రూ.10లక్షలు వర్తిస్తుందని, అలాగే ప్రమాదంలో కాలు, చెయ్యి విరిగిన వారికి రూ.2లక్షలు వర్తిపచేస్తారని, అందుకు సంబంధించిన ఇన్సూరెన్స్ డబ్బులు పోరెడ్డి నరసింహారెడ్డి అన్న తన సొంత డబ్బులు కట్టి మీకు అందచేయడం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్ సరోజమ్మ, మహిళా అధ్యక్షురాలు కె,సునంద, కామిశెట్టి బాబు, కాకర్ల నాగశేశారెడ్డి, శౌరి సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ పంపిణి చేయాలి:ఎంపీపీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాల వారీగా ఇంటింటికి తిరిగి ఆరోగ్యశ్రీ కార్డులను జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పధకాన్ని సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తాడేపల్లిలో లాంచింగ్ చేశారని మండల అధ్యక్షుడు వీరనారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ సభా భవనంలో వీడియా కాన్ఫరెన్స్ ద్వారా మండల ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి, తహసీల్దార్ సువర్ణదేవి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి వివిధ అధికారులు, పంచాయతీ అధికారులు ప్రతి సచివాలయంలో వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి సందేశాన్ని ఆలపించారు. ప్రతి సచివాలయం ద్వారా ప్రతి ఇంటికి వైద్యసేవలు అందించాలని, సీఎం ఆదేశాలమేరకు ప్రతి ఆరోగ్యకేంద్రం పరిధిలో ఉన్న హెల్త్ సెంటర్ ద్వారా కుటుంబానికి వైద్యసేవలు ఆరోగ్యశ్రీ కార్డుకు రూ.25లక్షల వరకు పెంచడం జరిగిందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణి వాలంటీర్ల చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మల్లేష్, సంపత్‌కుమార్, చెన్నకేశవరావు, ఝాన్సీ, ఈఓపీఆర్డి జాన్‌కెనడి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పలు వార్డుల్లో వార్డు బాట పారిశుద్ధ్య కార్యక్రమం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులోని పలు వార్డుల్లో వార్డు బాట పారిశుద్ధ్య కార్యక్రమంలో పీలేరు సర్పంచ్ జీనత్ షఫీ పాల్గొన్నారు. వార్డు బాట పారిశుద్ధ్య కార్యక్రమం అజంతా టాకీస్ రోడ్డు, పటేల్ వీధి, సుందర్ రాజుల వీధి, తిలక్ రోడ్డు నందు చిన్న కాలువలు వీధుల్లోని చెత్త వీధిలైట్లు నీటి సమస్యలు పరిష్కరిస్తూ వార్డు బాట కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పీలేరు సర్పంచ్ షేక్ జీనత్ షఫీ ఈవో ప్రసాద్ సానిటరీ ఇన్స్పెక్టర్ రవి కుమార్ జనరల్ మైనారిటీ సెక్రటరీ హుమ యూన్ వార్డు మెంబర్ శ్రీనాథ్ రెడ్డి వైయస్సార్సీపి యూత్ నాయకులు జావిద్ ఏపీ టూరిజం నెంబర్ షాకీర్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గృహ సారధులు పంచాయతీ కార్మిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర నుండి పాఠాలు నేర్చుకోకపోతే ప్రభుత్వానికి శంకరగిరి మన్యాలే

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ -అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి

విశాలాంధ్ర -సుండుపల్లె : ఏడవ రోజు సమ్మెలో భాగంగా ప్రజా నాట్య కళామండలి బృందం విప్లవ గీతాలతో ఉద్యమాన్ని మరింత అవరోజులోగించారు అనంతరం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సుండుపల్లెలో భారీ ప్రదర్శన మానవహారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సాంబశివ, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ నాయక్,జిల్లా కన్వీనర్ నాగేశ్వరిలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 54 వేలకు పైబడి అంగన్వాడీ కేంద్రాలు, మూతవేసి లక్ష మందికి పైబడి అంగన్వాడి వర్కర్లు, సహాయకులు, ఆయాలు అంగన్వాడీలు ఐక్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా వెయ్యి రూపాయలు వేతనం అమలు చేయాలని సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి అంగన్వాడీలపై దాడులకు పూనుకుంటున్నదని ఎమ్మెల్యేలు మంత్రులు అంగన్వాడీల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకొని అంగన్వాడీల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని, చరిత్ర నుండి పాటాలు నేర్చుకోకపోతే వైసీపీ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి శంకర గిరి మాన్యాలు తప్పదన్నారు. ఏఐటీయూసీ, సిఐటియు, ఐ.ఎఫ్.టి.యు అనుబంధ అంగన్వాడీ సంఘాల నాయకులను చర్చలు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పిలిపించి సమస్యలు పరిష్కరించకుండా వారిని అవమానించి మోసం చేశారని ఆయన ఆరోపించారు. వేతనాలు పెంచబోమని మంత్రులు చెప్పడం చూస్తుంటే అంగన్వాడీలను వైసీపీ ప్రభుత్వం మోసం చేస్తున్నాద న్నారు. వెంటనే అంగన్వాడీల సమస్యల పరిష్కరించడమా లేకపోతే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చివేసుకోవడమో తేల్చుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లె మండల కార్యదర్శి సుజాత, అధ్యక్షులు సంధ్య, వీరబల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు శివకల రెడ్డమ్మ రామతులసి అనురాధ కమిటీ సభ్యులు పద్మ,కుమారి రజిని తులసి లోకేశ్వరి భారతి పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని ధర్నా

విశాలాంధ్ర - రాజంపేట : 56 బీసీ కార్పొరేషన్లకు వెంటనే నిధులు కేటాయించాలని, అలాగే రాష్ట్ర స్థాయిలో బీసీ కమిషన్ కు చట్టబద్ధత కల్పించాలని ఓబీసీ మోర్చాఆధ్వర్యంలో ధర్నా సోమవారం రాయచోటిలోని కలెక్టర్ కార్యాలయం నందు బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రేపన శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ బీసీలకు కల్లబొల్లి మాటల చెప్పి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి ఎలాంటి న్యాయం చేయకపోగా 56 కార్పొరేషన్ల పేరుతో వారికి పదవులు ఇచ్చి కనీసం కూర్చోవడానికి బల్లలు కూడా ఏర్పాటు చేయకుండా నిధులు, విధులు లేకుండా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గజపతిరాజు, మదనపల్లి పట్టణ అధ్యక్షులు జన్మన్ రాజు, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసరాజు, అసెంబ్లీ కో కన్వీనర్ నిర్మల్ కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనం బాలాజీ, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొక్కినేని వేణుగోపాల్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ రాజా, ఓబీసీ మోర్చా జిల్లా ఆర్టిఐ సెల్ కన్వీనర్ పి.మహేష్, ఓబీసీ మోర్చా నాయకులు రెడ్డి ప్రసాద్, బత్తల హరిబాబు, చిన్నప్ప నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రాయల్ సర్కిల్‌లో అంగన్వాడీల మానవహారం

విశాలాంధ్ర - మైదుకూరు : అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు జరపాలని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి సంఘాలు సమ్మెను తలపెట్టాయి అందులో భాగంగా మైదుకూరు పట్టణంలో ఏడవ రోజు అంగన్వాడీల ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి రాయల్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ధనలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీల వేతనాలు పెంచుతామని ఇచ్చిన వాగ్దానాన్ని అమలు జరపకపోగా అంగన్వాడీల పట్ల ఎమ్మెల్యేలు మంత్రులు దుర్మార్గంగా మాట్లాడుతూ ఉంటే ముఖ్యమంత్రి నిమ్మకు నిరీక్షణ వివరించడం అన్యాయమని వారు ఆపోయారు. అంగన్వాడీల ఇచ్చిన వాగ్దానాలు అమలు జరపని చంద్ర బాబు ప్రభుత్వం ఏమైందో ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలని సమ్మెను విచ్చినం చేసేటువంటి ప్రయ త్నాలు ఆపి అంగన్వాడీల న్యాయమైన డిమాం డ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోవు రోజుల్లో సమ్మెను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు .ఈరోజు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు జి,శివకుమార్ మానవహారంలో పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ అంగన్వాడి యూనియన్ రాష్ట్ర నాయకు రాలు, మంజుల, గంగాభవాని,మండల నాయకురాల్లు భారతి, చెన్నమ్మ, లక్ష్మి, రామ తులసి, ఏఐటియుసి జిల్లా నాయకులు శ్రీరాములు సిఐటియు నాయకులు,. గురయ్యా, సుధాకర్, బాలరాజు, జహంగీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో చేరికలు

విశాలాంధ్ర -రాజంపేట: ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి రాజంపేట పట్టణం లోని వివిధ పార్టీల ప్రముఖ నాయకులు రాజంపేట జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాస రాజు ఆద్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. సోమవారం జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాస రాజు యల్లటూరు భవన్ జనసేన పార్టీ కార్యాలయం నందు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ రాజంపేట పట్టణం నుంచి వివిధ పార్టీల నాయకులు జనసేన పార్టీకి మద్దతుగా వచ్చినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన స్థానం కల్పిస్తామన్నారు. రాజంపేట కాపు వైసిపి నాయకులు మరియు రాజంపేట కాపు సంక్షేమ సేన వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల చలపతి, బలిజ నాయకులు భీమినేని రమేష్, గాజుల చిన్న కుళాయప్ప, కుప్పాల మల్లికార్జున, షేక్ దర్బార్,షేక్ జాబీద్ బాషా, నూర్బాషామౌల,పటాన్ మౌలానా, సీమకుర్తి శివుడు, రుద్రరాజు లక్ష్మీ కర్ సాయి రాజు, ముమ్మడి రాజు శివశంకర రాజు చేరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఆవిష్కరించారు. 1వ వార్డు సచివాలయం ఆవరణంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు మాటాడుతూ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి 1వ వార్డులో జరిగిన అభివృద్ధి కార్యక్రవాలను పొందుపరుస్తూ 2024 సంవత్సరపు క్యాలెండర్‌ను ముద్రించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్ ఏరువ సరోజమ్మ, కోనేటి సునంద, కామిశెట్టి బాబు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో నిర్వహించి శాశ్వత నిత్య అన్నదాన పథకానికి కడప నగరం మారుతీ నగర్ వాస్తవ్యులు కొప్పుల గంగి రెడ్డి (యు ఎస్ ఏ) సతీమణి లక్ష్మీ రేఖ కుమారుడు భవేష్ రెడ్డి, కుమార్తె దీప్తలు కలిసి రూ. 1,00,116లు విరాళం అంద జేశారు. వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం చేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు.

20, 21న వైవీయూలో 'యువభేరి'

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య ఆదేశాల మేరకు స్టూడెంట్ వెల్‌ఫేర్ డీన్ ఆచార్య పి.పద్మ, కల్చరల్ కో-ఆర్డినేటర్ ఆచార్య టి.రామప్రసాదరెడ్డి పర్యవేక్షణలో డిసెంబర్ 20,21 తేదీల్లో విశ్వవిద్యాలయంలో యువభేరి పేరుతో యువజనోత్సవాలు నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. సంగీతం, నృత్యం, నాటకం, లలిత కళలు, సాహిత్యాంశాలపై విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ మరియు కామర్స్ బిల్డింగ్‌లోని సురభి ఆడిటోరియల్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో యోగి వేమన విశ్వవిద్యాలయం కళాశాల, విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలకు చెందిన ఆసక్తి వున్న విద్యార్థులు పాల్గొనవలసిందిగా కోరారు. ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరచిన విద్యార్థులు మాత్రమే 05-01-2024 నుండి 09-01-2024 వరకు వైజాగ్ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణ భారతదేశ విశ్వవిద్యాలయాల యువజనోత్సవ పోటీలకు ఎంపిక చేస్తారు. కాబట్టి ఆయా కళల్లో ప్రతిభావంతులైన విద్యార్థులు పవన్ కుమార్‌రెడ్డి - 9550864584 నెంబర్‌ను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందిగా నిర్వాహకులు కోరుతున్నారు.

కిక్ బాక్సింగ్‌లో పీస్ ఇస్లామిక్ స్కూల్ విద్యార్థుల విజయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని మరియాపురం నందు గల పీస్ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ హైస్కూల్ విద్యా ర్థులు వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ కిక్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ ఇంటర్ డిస్ట్రిక్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలను కడప జిల్లా కిక్ బాక్సింగ్ అసోషియేషన్ తరువున 18. 12. 23 బద్వేల్ నందు నిర్వహించిన పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు 5వ తరగతి కి చెందిన షేక్. ఇబ్రహీం (గోల్డ్ మేడల్), 6వ తరగతి కి చెందిన షేక్ రిమాస్ షేక్ అర్షియా (కంచు మెడల్) ను సాధించినారని పీస్ స్కూల్ డైరెక్టర్ సయ్యద్ గౌస్ పీర్ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, విజేతలను అభినం దించారు. స్కూల్ నందు విశాలమైన ఆటస్థలం ఉండడంతో పిల్లలు చదువుతో పాటు గేమ్స్ లో కూడా మంచి ప్రతి ఘనపరచడానికి తోడ్పడు తుందని తెలిపారు. గతంలో కూడా మా విద్యార్థులు ఎన్నో మెడల్స్ సాధించడం జరిగిందన్నారు మరెన్నో పథకాలు సాధించుటకు కరాటే లో శిక్షణ ఇస్తున్నామని తెలియజేసారు.

ప్రాజెక్టుల ప్రదర్శనతో విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు

విశాలాంధ్ర-రాయచోటి: విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడానికి విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శన ఎంతో తోడ్పడుతుందని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. సోమవారం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శన లో భాగంగా పాఠశాలలో వివిధ రకాల ప్రాజెక్టుల నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి, సృజనాత్మక ఆలోచనలు పెంపొందించడానికి, విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి, పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ప్రాజెక్టుల ప్రదర్శన ఎంతో దోహదపడుతుందన్నారు.

జగన్ పాలనలో ఆరోగ్యశ్రీకి అనారోగ్యం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: సీఎం జగన్ పాలనలో ఆరోగ్య శ్రీ పథకం అనారోగ్య శ్రీ పథకంగా తయారయిం దని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం వేంపల్లి లోమీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం కాంగ్రెస్ మానస పథకం అన్నారు. పేదలకు కూడా ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్న సదుద్దేశంతో 2007 లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎంతో సమర్థవంతంగా అమలు చేయడం జరిగిందని లక్షలాది మంది రోగులు పునర్జన్మ పొందారన్నారు. కానీ జగన్ పాలనలో నెట్ వర్క్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ రోగులను చేర్చుకోవడం లేదు. 6 నెలలుగా పెండింగ్ బిల్లులు చెల్లించలేదు. రు 1000 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్ లో వున్నాయి. 2013 లో ప్యాకేజీ ధరలు నిర్ణయించారు. తర్వాత పెంచలేదు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ప్యాకేజి ధరలు పెంచాలని నెట్వర్క్ ఆసుపత్రులు డిమాండ్ చేస్తున్నాయి. ఈ సమస్యలు పరిష్కరించకుండా ఆరోగ్యశ్రీ పరిమితిని రు5 లక్షల నుండి రు 25 లక్షలకు పెంచి ప్రయోజన మేమిటి? అమ్మకు అన్నం పెట్టని ప్రబుద్ధుడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుంది వైకాపా ప్రభుత్వ వైఖరి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత, మందుల కొరత తీవ్రంగా వుంది. ముఖ్య మంత్రి ప్రాతినిథ్యం వహించే పులివెందుల నియోజకవర్గం లోని వేంపల్లి 50 పడకల ఆసుపత్రి లో 12 మంది డాక్టర్లకు గానూ 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రోగులు ఆసుప త్రికి వస్తే చూసే దిక్కు లేదు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్రింద డాక్టర్ ఇంటివద్ధకే పోయి చూస్తాడట! సబ్ సెంటర్ల గురించి పట్టించుకునేవారు లేరు. 108 వాహనాలు కనిపించడం లేదు, కుయ్ కుయ్ శబ్దాలు వినిపించడం లేదు. ఇప్పటికైనా వైద్యరంగం లో వట్టిమాటలు కట్టిపెట్టి నిర్మాణాత్మక ఆచరణ సాధ్యమైన కార్యక్రమాలు అమలు చేయాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి సూచించారు.

సమాజానికి పెన్షనర్లు మార్గదర్శకులు

విశాలాంధ్ర-బద్వేల్ : నేటి సమాజానికి వృద్ధులు, విశ్రాంత ఉద్యోగులు వారి అనుభవాలు ఎంతో మార్గదర్శ కమని బద్వేలు రెవెన్యూ డివిజన్ అధికారి ఆకుల వెంకటరమణ, అడా చైర్మన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ చైర్మన్ లోకమల్ల రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జాతీయ పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్జీవో హోంలో నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. పెన్షనర్స్ అందరూ ఆనందంగా ఐకమత్యంగా జీవిస్తూ వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని ఒకరి కష్టసుఖాలను మరొకరు పంచుకుంటూ ఉండాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఆకుల వెంకటరమణ హితవు పలికారు. బద్వేల్ పెన్షనర్స్ సంఘానికి తమ వంతు సంపూర్ణ సహకారం అందిస్తామని ఆర్డీవో వెంకటరమణతోపాటు సింగసాని గురుమోహన్, వాకమల్ల రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు స్వాగత వచనాలతో పెన్షనర్స్ సంఘ బద్వేల్ యూనిట్ అధ్యక్షులు డాక్టర్ మీనాక్షి రెడ్డి అధ్యక్షతన సభ నిర్వహించారు. సంఘ ప్రతినిధులు కత్తి బ్రహ్మయ్య, గంగన్న, పుల్లమరాజు, లక్ష్మిరెడ్డి, రామ సుబ్బారెడ్డి, పిచ్చె య్య తదిత రులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. బద్వేల్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో నూర్జహాన్ తమ శుభాకాంక్షలు అందజేశారు. జిల్లా పెన్షన ర్స్ ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయుడు, బాల ఎల్లారెడ్డి, కోశాధికారి నాగేష్, ఎన్జీవో అసోసియేషన్ కార్యదర్శి శివరామిరెడ్డి, పెన్షనర్స్ సంఘ పనితీరును కొనియాడారు. అనంతరం భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత ప్రముఖ సాహితీవేత్త విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు, ఆదిరాజు ఆశీర్వాదం, ఎం బలరామయ్య, ఆదిలక్ష్మమ్మ, బి ఎల్లమ్మ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భాగ్యరత్న ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జీవి మనోజ్ కుమార్, పాల్గొన్నారు.

పోటీ ప్రపంచంలో నైపుణ్యత చాలా ప్రాముఖ్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గ్రామ సచివాలయం లో పనిచేస్తున్న సచివాలయ సిబ్బందికి నాలుగు రోజులు శిక్షణ కార్యక్రమము డిజిటల్ అడ్ సోషల్ మీడియా అవేర్నెస్ ట్రైనింగ్ ప్రోగ్రాం మీద స్థానిక స్మిత్ రోడ్ లో ఉన్న నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ లో సోమవారం జిల్లా సాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి జి. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి విలేజ్ సచివాలయ ఉద్యోగికి సంవత్సరము లేదా ఆరు మాసములకు ఓసారి పునఃశ్చరణ శిక్ష అనేది అవసరం శిక్షణ ద్వారా మనము చేసే ప్రతి పని నైపుణ్యంతోను వేగవంతముగాను చేయుటకు అవకాశం ఉండును అని జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి జి వెంకటసుబ్బయ్య తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమం నందు ప్రతి ఉద్యోగి తన పర్ఫార్మెన్స్ ను పెంచుకోవడానికి అవసరమైన నైపుణ్యం ను జాబ్ చాట్ సోషల్ మీడియా సర్వీస్ మేటర్ సర్వీస్ రూల్స్ కాంటాక్ట్ రూల్స్ రికార్డుల నిర్వహణ లీగల్ మ్యాటర్స్ ఈ ఆఫీస్ మొదలగంషములు గురించి క్షుణ్ణముగా తెలుసుకుని మీరు మీ ఉద్యోగ బాధ్యతలను, పరిపాలన బాధ్యతలను సమర్థ వంతముగా నిర్వహించుటకు అనుకూలముగా ఉండును కావున ప్రతి ఉద్యోగి నిత్య విద్యార్థిలాగా కొత్త కొత్త విషయాలను తెలుసుకుంటూ తన జ్ఞానాన్ని పెంపొందించుకుంటూ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు అన్నిటిని ప్రజలకు ప్రజలకు వేగవంతముగా చేరవేయాలని తెలియజేశారు. అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి సి. రామకృష్ణయ్య మాట్లాడుతూ శిక్షణ శ్రద్ధగా విని తద్వారా అన్ని రకాల నైపుణ్యమును పెంపొదిం చుకోవాలని పళ్ళు సూచనలు ఇచ్చారు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, రీజనల్ కోఆర్డినేటర్ ఎన్ సుబ్బారామిరెడ్డి పాల్గొన్నారు.

అప్రోచ్ రోడ్డుకు మరమ్మతులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలో ఈ మధ్య కురిసిన మిచౌంగ్ తుఫాన్ వలన కోడూరు-రెడ్డివారిపల్లి మధ్య ఏర్పాటు చేసిన అప్రోచ్ రోడ్డు వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. దీంతో రెడ్డివారిపల్లి నుండి కోడూరు టౌన్ కు రావడానికి, పోవడానికి స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతూ వచ్చారు. వరద ప్రవాహం తగ్గిన వెంటనే కాంట్రాక్టర్ పాములపాటి ప్రసాద్ నాయుడు స్పందించి పది పెద్ద పెద్ద లావు సిమెంట్ పైపులు వేసి అప్రోచ్ రోడ్డు సౌకర్యం కల్పించి ప్రజల ఇబ్బందులను తొలగించారు. ఇప్పటికే రెండు సార్లు అప్రోచ్ రోడ్డుకు భారీగా ఖర్చు పెట్టాడు. రవాణాకు ఇబ్బంది లేకుండా కృషి చేశారు.

వెండి పాత్ర వితరణ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ మిట్ట మల్లేశ్వరాలయానికి ఓ భక్తుడు తీర్థం పాత్ర వితరణ అందించారు, సుమారు 130 గ్రాముల వెండితో తయారు చేయించిన ఈ పాత్రను సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి కి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పొట్టి పాటి మాధవాచారి, అర్చకులు శివ పాల్గొన్నారు.

పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ

విశాలాంధ్ర -రాజంపేట : మానవత స్వచ్ఛం ద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం అధ్యక్షుడు యస్ అబ్దుల్లా డైరెక్టర్ వై. నంద కిషోర్ మరియు ఉపాధ్యక్షులు రిటైర్డ్ లెక్చరర్ బి. రామచంద్ర నాయుడు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రిటైర్డ్ టీచర్ వేణు గోపాల్ నాయుడు పాల్గొని హై స్కూల్ ప్రధాపాధ్యాయురాలు నాగమణి మరియు టీచర్ వెంకటయ్యాకి స్కూల్ కొరకు సౌండ్ సిస్టం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మానవత సభ్యులు ప్రసంగించి సంస్థ చేస్తున్న ముఖ్య సేవల గురించి తెలిపారు. స్కూల్ ఉపాధ్యాయులు సంస్థ చేస్తున్న సేవల గురించి తెలుసుకుని పలువురు సంస్థలో సభ్యత్వం తీసుకోవడం జరిగిం ది. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు వారికి ధన్యవాదాలు తెలిపారు.

నేటి నుంచి తిరుమల పాదయాత్ర

విశాలాంధ్ర -సుండుపల్లె : మార్గశిర మాసంలో వేంకటేశ్వర స్వామి దర్శనం చేసుకోవడంలో భాగంగా సుండుపల్లె మండలంలోని గోవింద మాల ధారణ భక్తులు మంగళ వారం నుంచి తిరుమల 15వ పాదయాత్ర ప్రారంభించనున్నారు. ప్రతి ఏటా సుండుపల్లె మండలంలోని వివిధ గ్రామాల నుంచి వందలాది మంది గోవింద మాల ధారణ చేసి తమ వీలును బట్టి ఏడు వారాలు, 22రోజులు, రోజులు, 11రోజులు దీక్ష చేపట్టిన అనంతరం పాదయాత్రగా తిరుమలకు వెళ్ళి స్వామి వారి దర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా మాలధారణ భక్తులు సోమవారం సాయంత్రం సుండుపల్లె శివాలయంలో భక్తి శ్రద్ధలతో వినాయక, శాంతి హోమం నిర్వహించారు. అనంతరం రాత్రి మాలధారణ భక్తులకు గురుస్వాములు ముడుపులు కట్టుకున్నారు. మంగళ వారం ఉదయత్పూర్వం గోవింద నామ స్మరణ, స్వామి అమ్మవార్లకీర్తనలు, పాటలు, భజనలతో పాదయాత్ర ప్రారంభించనున్నారు.